Regd N H 45 Estd 1925
GOLKONDA PATRIKA HYDERABAD
సంపుటి: 8 సంచిక: 202
4 పేజీలు : వెల 0-1-0
హైదరాబాద్: సోమవారం
29-8-1955

తెలంగాణా జాతీయ దినపత్రిక

గోల్కొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ;

100787

ఇండియా - నెదర్లండ్స్ హాకీ పోటీ

మాస్టెర్డామ్, ఆగస్టు 28

ఇక్కడ ఇండియా, నెదర్లాండ్ జట్టులకు మధ్యజరిగిన హాకీ పోటీ డ్రా అయినది. ఇండియా ఒక ఆటను, నెదర్లండ్స్ ఒక ఆటను గెలుచుకొన్నవి
సుమారు 6,000 మంది ఈ ఆటను తిలకించారు.

ఏవిధంగా చూసినా గోవా ఇండియా అంతర్భాగమే-శ్రీ పంత్ ప్రకటన

దేశాన్ని పటిష్ఠం చేయడానికి వెనుక బడినవారి పునరుద్ధరణ అవసరం

అమ్ముగూడలో జవహర్‌నగర్ హరిజన కాలనీకి శంకుస్థాపనం చేస్తూ పంత్ ఉద్ఘాటన

హైదరాబాద్, ఆగస్టు 28

దేశాన్ని పటిష్ఠం చేయడానికిగాను వెనుకబడియున్న వర్గాలను పునరుద్ధరించాలనీ, దానికి అందరూ పనిచేయడం అత్యావశ్యకమని కేంద్రప్రభుత్వహోంమంత్రి శ్రీ గోవిందవల్లభ పంత్ నేటిఉదయంహైదరాబాద్‌కు 12మైళ్ళదూరంలోగలఅమ్ముగూడ గ్రామంలో ప్రధాని నెహ్రూ పేట సంకల్పించబడిన హరిజన కాలనీ (జై జవహర్ నగర్) కు శంకుస్థాపనంచేస్తూ ఉద్ఘాటించారు.

"ఒక గొయ్యి జలంగా వుండాలంటే దానిలోని ఏ భాగంకూడ బలహీనంగా వుండరాదు. అదే విధంగా దేశం పటిష్ఠంగా వుండాలంటే ఏ వర్గమూ వెనుకబడి వుండరాదు. హరిజనులు కూడ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్రను నిర్వహించారు. వారికి స్వాతంత్ర్య ఫలితాలు అనుభవానికి రావలసివుంది" అని శ్రీ పంత్ అన్నారు.

"సమాజంలో అసమానత్వం దేశాభ్యున్నతికి దోహదం చేయదు. అందువలన వెనుకబడి ఒక్కరూ దేశం ఏకరీతిలో అభివృద్ధి చెందేటట్లు చూడాలి" అని శ్రీ పంత్ అన్నారు.

ప్రజలకు తిండి, గుడ్డ, వసతిమాత్రమే సరిపోవని వారికి గౌరవమైన జీవితాన్ని కొనసాగించడానికి విద్య విజ్ఞానం అవసరమని ఆయనన్నారు.

సోవియట్సు వ్యవస్థ సమాజ నిర్మాణానికి కాంగ్రెసు నిర్ణయించినందు వెనుకబడినవారిని పునరుద్ధరించి వారు సమాజంలోని యితరులతో పాటు అన్ని అవకాశాలను పొందేటట్లు చేయడం అవసరమైనదని శ్రీ పంత్ అన్నారు.

హరిజనుల వారి కాళ్ళపై వారు నిలబడేటట్లు శిక్షణ యివ్వాలి కేవలం కరిపై ఆధారపడటం అభివృద్ధికి దోహదం చేయదు.

ఈ కాలనీలో స్థిరపడడానికి నిర్ణయించుకొని యిండ్లు నిర్మాణానికి, ఇటీకల తయారీకి ఉచితంగా పనిచేయనంకల్పించిన హరిజనుల్ని శ్రీ పంత్ అభినందించారు. ఈ కాలనీ విజయవంతమై అనేక యితర కాలనీల ఏర్పాటుకు ప్రోత్సాహం కల్గించగలదనే ఆశాభావాన్ని శ్రీ పంత్ వెలిబుచ్చారు, ప్రభుత్వ సహాయాన్ని వాగ్దానం చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు మాట్లాడుతు ప్రభుత్వం ఈ కాలనీని నిర్మించినవారికి సహాయం చేసినది రు. 35,000 అప్పు జారీ చేసిందని అన్నారు. దీనికి సాంఘిక సేవాశాఖ యితరుగా ఏవిధంగా సహాయపడగలదో ప్రభుత్వం పరిశీలిస్తుంది. కేంద్రప్రభుత్వం, ధనవంతులైనపౌరులుకూడ తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు

ఇంతకు ముందు జై జవహర్‌నగర్ హరిజన గృహనిర్మాణ సహకారసంఘ అధ్యక్షుడు శ్రీ ఎం.ఆర్.కృష్ణ,ఎం పి ఈ ప్రణాళిక నివేదికను చదువుతూ గత యుద్ధసమయంలో సైనిక అధికారులచే నిర్వాసులు చేయబడిన సుమారు 300 కుటుంబాలు ఈ కాలనీలో స్థిరపడగలవన్నారు. ఈ ప్రణాళికలు రు. 6 లక్షల ఖర్చవుతుంది. అది తక్కువగా పనిచేయడానికి, యితర్లకు సహాయం చేయడానికి అనేక హామీ యిచ్చినందున ప్రస్తుతం గలరు 2 లక్షల రొఖ్కంతో పని ఆరంభించి పూర్తి కాగలదనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

శ్రీ పంత్ అక్కడికి రాగానే పదక్కరి దుస్తులలోనున్న బాలబాలికలు వందనము చేశారు తరువాత హరిజన వర్గపు యిబ్బందులు వివరించే పాట పాడబడింది. ఆ ప్రాంతానికి చెందిన ఒక వృద్ధ హరిజన స్త్రీ శ్రీ పంత్‌కు పూలమాల వేసింది గ్రామం చక్కగా అలంకరించబడింది. మంత్రులు డా॥ కుర్రాలు, గోపాలరావు ఎక్బోటే ప్రభృతులు హాజరైనవారిలో గలరు.

ద్వితీయప్రణాళిక ముసాయిదా అంచనా

నవంబరు ఆఖరున బయల్పరుచబడుతుందట

కలకత్తా, ఆగస్టు 27

ద్వితీయ పంచవర్ష ప్రణాళికముసాయిదా అంచనాను పార్లమెంటు, రాష్ట్రశాసన సభలు, ఇతర ప్రజలవిభాగుల కొరకు యీ నవంబరు ఆఖరున బయటపెట్టనున్నట్లు శ్రీ గుల్జారీలాల్ నందా (కేంద్ర ప్లానింగ్ మంత్రి) ఢిల్లీలో జరిగే ఎ ఐ. సి. సి సమావేశానికి ముందున పరిశీలించే నిమిత్తం ఎ ఐ. సి. సి. సభ్యులకు పంపిన నోట్ ద్వారా తెలుస్తున్నది.

ఈ నోట్ దగ్గరగా పైపత్రేయబడిన 19 పేజీల గలిగి ఉంది.

ముసాయిదాపై పార్లమెంటు, శాసన సభలు, ఇతర ప్రజా విభాగాలను గమనించి తదనుగుణంగా ద్వితీయ ప్రణాళిక నూర్చి (1957) నాటికి తయారుగా ఉండబడుతుందనీ మొదటి ప్రణాళిక వెంటనే ఇది అమలుజరుపబడుచుందని యీనోట్‌లో తెలుపబడింది.

ప్రతాపరెడ్డి గారి జీవిత చరిత్ర

హైదరాబాదు, ఆగస్టు 28

తెలంగాణాలో ప్రముఖ సారస్వతోద్యమ, గ్రంథాలయోద్యమ కార్యకర్త, పత్రికారచయిత, దేశభక్తుడు, కాకతీయ పత్రికా అనేక రంగాల్లో తెలంగాణకు సేవచేసిన కీ శే సురవరం ప్రతాపరెడ్డిగారి జీవిత చరిత్రను వచ్చే వర్ధంత్యుత్సవంలోగా ప్రచురించడానికి నిశ్చయించబడింది.

నిన్న ఆంధ్ర సారస్వత పరిషత్తు రెడ్డి యువజనసంఘ జాతీయ విద్యార్థి యూనియన్, తెలంగాణా గ్రంథాలయ సంఘాల సంయుక్తాధ్వర్యాన శ్రీదేవులపల్లి రామానుజరావు గారి అధ్యక్షతన రెడ్డి హాస్టలు హాలులో జరిగిన ప్రతాపరెడ్డి ద్వితీయ వర్ధంతి సభలో యీనిర్ణయం గైకొనబడింది.

ప్రతాపరెడ్డి గారి సర్వతోముఖ పాండిత్యాన్ని గురించి శ్రీయుతులు రామచంద్రారెడ్డి, ఆదిరాజు వీరభద్రరావు, పర్వతం వెంకటేశ్వరరావు, ఖండవల్లి లక్ష్మీరంజనం, కోదాటి నారాయణరావు మున్నగువారు ప్రసంగించారు-

రెడ్డి హాస్టలు కార్యదర్శి రామచంద్రారెడ్డిగారి వందన సమర్పణతో సభ ముగిసింది-

వ్యవసాయ కూలీల వేతనాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 28

1952జూలైలో కేంద్రరాష్ట్రాలలో పాలంపనిచేసే మగకూలీకు రోజుకు 2-8-0 రూపాయల చొప్పున ఆడకూలీలకు రోజుకు 18-0 చొప్పున, కూలీ ఇవ్వబడుతూ వచ్చింది, మద్రాసు రాష్ట్రంలో కోయంబత్తూరు జిల్లాలో మగకూలీకు రోజుకు 1 4 0, ఆడకూలీలకు 0-13 0,కలకత్తాబెంగాలులో మగకూలీకు 1-1?-0, ఆడకూలీకు 1 4-0, వింధ్యప్రదేశ్‌లో మగవారికి 1 0 0 ఆడవారికి 0-12 0, చొప్పున కూలీ ఇవ్వబడుతూ వచ్చింది. కాగా పెళ్ళాలో వడ్రంగులు, కంసాలులు మొదలైన నిపుణులైన కార్మికులకు రోజుకు 4 రూపాయలనుండి 5 రూపాయలవరకున్నూ, మద్రాసు రాష్ట్రంలో 2 రు నుండి 3 రు. వరకున్నూ కూలీగిట్టింది. భారతప్రభుత్వ ఆహార వ్యవసాయశాఖ ఆర్థికసంఖ్యాశాస్త్ర కార్యాలయంవారు ఇండియాలో వ్యవసాయ కూలీల వేతనాలు అనే శీర్షికతో ప్రచురించిన ఒక కరపత్రం నుండి ఈవివరాలు ఉదహరించబడ్డాయి.

గోవా ఉద్యమం

కొనసాగించడానికి నిర్ణయం

పూనా, ఆగస్టు 28

గోవా విమోచనోద్యమాన్ని విజయం సాధించేవరకూ కొనసాగించడానికి అఖిలపక్ష గోవా విమోచన సమితి నేడు నిర్ణయించినది. వ్యక్తి సత్యాగ్రహం, మూక సత్యాగ్రహం కూడ కొనసాగుతాయి.

మహాత్మా గాంధీ జన్మదినమైన అక్టోబర్ 2వ తేదీన 500 మంది సత్యాగ్రహులు గోవాకు పంపించబడుతారు

తన మూడు రోజుల సమావేశాన్ని నేటి మధ్యాహ్నం ముగించిన సమితి ఒక పాలసీ తీర్మానాన్ని చేస్తూ మన పత్రిక ధామిలోని ఈ చివరి వలస రాజ్యాన్ని తొలగించడానికిగాను గోవా విమోచనోద్యమాన్ని యిప్పటి వలెనే బలపరచవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేసింది. గోవా శుద్ధిపోరు కుటుంబాలకు సహాయ నిధిని ఏర్పాటు చేయ నిశ్చయించింది.

ఎన్నో త్యాగంచేసిన సత్యాగ్రహులకు సమితి జోహార్లు అర్పించినది.

ఇరువురు స్త్రీలతో పాటు 40మంది ఫ్రెంచ్ విశ్వవిద్యాలయ ముస్లిం విద్యార్థులు త్వరలో గోవాలో సత్యాగ్రహం చేస్తారు-

గోవా విమోచనానికి భారతప్రభుత్వం సాధ్యమైనఅన్ని చర్యల్ని గైకొంటుందని వివరణ

ఉభయ కార్పొరేషన్ల సన్మాన సభలో కేంద్రహోం మంత్రి ప్రసంగం

హైదరాబాద్, ఆగస్టు 28

ఏ విధంగా చూసినా గోవా ఇండియా అంతర్భాగమేనని. గోవాను విమోచనంకల్గించి దానిని భారతదేశంలో విలీనం చేయడానికి కేంద్రప్రభుత్వం సాధ్యమైన అన్నివిధాలైన చర్యల్ని గైకొంటుందని యూనియను హోంమంత్రి శ్రీ గోవిందవల్లభపంత్ నేడిక్కడ ప్రకటించారు.

"గోవనులు భారతీయులే, వారు మాతృదేశంలో విలీనం కాగోరడంసహజం అయినా గోవానమస్యను శాంతియుతంగా మాత్రమే భారతప్రభుత్వం పరిష్కరిస్తుందిగాని బలప్రయోగ అహింసాత్మక విధానాన్ని మార్చుకోనదు" అని శ్రీ పంత్ అన్నారు.

హయిదరాబాదు, సికింద్రాబాద్ నగరాల మునిసిపల్ కార్పొరేషన్ల నేడు సాయంత్రం నిజాం కళాశాల ఆవరణలో జరుగుతుందిన సన్మాన సభకు సమాధానమిస్తున్న శ్రీ పంత్ మహాత్మా గాంధీయొక్క అహింసా విధానం దేశమంతా విశేష, ప్రాచుర్యం పొందినదనీ అన్నారు ప్రపంచంలోని పెద్ద దేశాలమధ్య విభేదాలను శాంతియుత పద్ధతులతో పరిష్కరించగోరుతున్న ఇండియా ఈ సమస్య పరిష్కారంలో ఆ పద్ధతిని విడనాడదని అన్నారు. ఏ విధంగా చూసినా గోవా ఇండియాలోని భాగమేననియు పునరుద్ఘాటించారు

ఉభయ కార్పొరేషనుల విలీనం శ్రేయస్కరం

హైదరాబాద్, సికింద్రాబాద్ కార్పొరేషన్లను విలీనం చేయడం ఏకీకృతమైన చక్కని పరిపాలనా నిర్వహణకు, ఉభయ నగరాల అభివృద్ధికి దోహదం చేయునని శ్రీ పంత్ అన్నారు.

విలీనం వలన ఉభయ కార్పొరేషన్ల ఆదాయం సమీకరించబడి, ఉభయ నగరాల అభివృద్ధి, పరిపాలనా వ్యవస్థ పెంపొందించబడునని శ్రీ పంత్ అన్నారు

రాష్ట్రాల పునర్నిర్మాణం

శ్రీ పంత్ రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్ నివేదికను ప్రస్తావించి దానిని దృష్ట్యా కొన్ని మార్పులు జరుగవచ్చునని అనీ కేవలం పరిపాలనా సౌకర్యం దృష్ట్యా మాత్రమే జరుగుతాయి గనుక ఎట్టి విద్వేషానికు తావు లేదన్నారు భారతదేశ ఐక్యతకు భంగం కలగరాదన్నారు.

భాషా సమస్యను ప్రస్తావించి ఈ విషయమై అభిప్రాయభేదాలకు తావుండరాదన్నారు. హయిద్రాబాద్‌లో నాలుగు భాషలు మాట్లాడినా ఉర్దూలో పరిపాలన జరిగిపోతున్నదన్నారు అయినప్పటికి ఇప్పటికు పరిపాలనా వ్యవహారాలు హిందీకి మార్చబడితే నష్టమేమిటి? అని ప్రశ్నించారు అయినా ఏ ఒక్క భాషా ఎవరిపైన రుద్దబడాలని తాపత్రయపడడం లేదని శ్రీ పంత్ అన్నారు ఇంగ్లీషు విదేశీ భాష గనుకనూ, దాన్ని నేర్చడం సులభం కాదు గనుకనూ దాన్ని మాత్రం ఉపయోగించరాదు- అందువలన రాజ్యాంగవేత్తలు హిందీ లేక హిందూస్తానీకి అనుగుణంగా నిర్ణయించారు.

జాతీయభాష హిందీని నేర్చి అంతర రాష్ట్ర వ్యవహారాలు పరిపాలనా వ్యవహారాలు ఆ భాషలో జరిగేటట్లు దోహదం చేయాలని శ్రీ పంత్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

"భారత ప్రభుత్వం నిర్మించిన 14 భాషలలో పరిపాలనా వ్యవహారాల నిర్వహణకు నిర్ణయించడం అసాధ్యం. అందువలన హిందీనే అంతర్రాష్ట్రాల వాడటం అవసరం" అని శ్రీ పంత్ అన్నారు. ప్రాంతీయభాషకు తగుస్థానం లభ్యపడుతుందని, ప్రజలు హిందీతో బాటు రెండు మూడు భాషల్ని నేర్వాలని ఆయనన్నారు హిందీ, వారు జాతీయభాషలో ప్రావీణ్యాన్ని పొందడంతో సంతృప్తి చెందక ఇతర దేశభాషల్ని నేర్వాలని ఆయనన్నారు.

వార్తా పత్రికలు ప్రజలకు విజ్ఞానాన్ని వ్యాప్తిపరుస్తూ ప్రభుత్వ విధానాలపై వ్యాఖ్యానించి జాతీయతను కలిగి పురుగవన్నారు. కాని కొన్ని ఉర్దూ పత్రికలు తప్పుడు వ్రాతలు, అవసరమైనట్లు ప్రకటిస్తూ తప్పుడు కార్యక్రమాలు దిగజారడానికి తోడ్పడుతున్నవన్నారు

శ్రీ పంత్ తన ప్రసంగంలో సమాజజీవనం, శాంతి సాధనకు పరిధానిలూ) కృషి, విద్యార్థులలో క్రమశిక్షణ, స్వాతంత్ర్య పరిరక్షణం మున్నగు అంశాల్ని కూడ ప్రస్తావించారు

[7వ కాలం చూడండి]

కేంద్రహోంమంత్రి శ్రీ గోవిందవల్లభపంత్ అమ్ముగూడ అగ్రికల్చరల్ ఇండస్ట్రియల్ సహకారసంస్థ పారిశ్రామిక సహకారసంస్థ ప్రారంభోత్సవం జరుపుతున్నదృశ్యం. ఈసహకారసంస్థ కూజీస్తోకు గృహనిర్మాణ ఉద్దేశించబడింది. ప్రారంభోత్సవ చిహ్నంగా పంత్ సాంకేతికమైన నొక్కుతో బోర్డు ఆవిష్కరిస్తున్నారు, పక్కన ఆర్థికమంత్రి వినాయకరావు విద్యాలంకార్ సహకరిస్తున్నారు.

రాష్ట్రకాంగ్రెసువాయకులతో శ్రీపంత్ భేటి

సంస్థాగత, పరిపాలనా సమస్యలపైచర్చలు

హైద్రాబాద్, ఆగస్టు 28

కేంద్రప్రభుత్వ హోంమంత్రి శ్రీ గోవింద వల్లభపంత్ నేడు రాష్ట్రకాంగ్రెసులోని యిరువర్గాల నాయకులను కలసి వివిధ విషయాలను చర్చించారు. కాంగ్రెసువారు ప్రత్యేకంగానూ, సమష్టిగానూకూడ శ్రీపంత్‌ను కలిశారు. శ్రీపంత్‌ను కలసిన వారిలో పి.సి.సి. అధ్యక్షులు శ్రీజె వి. నరసింగరావు, మాజీమంత్రులు శ్రీవి బి రాజు, పూర్చుచాద్ గాంధీ గారలు కూడ ఉన్నారు.

వరంగల్, మెదక్, ఖమ్మం జిల్లా కాంగ్రెసు కమిటీల అధ్యక్షులు, కాంగ్రెసు శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు, కొందరు మంత్రులుకూడ శ్రీపంత్‌ను కలిశారు- కొందరు కాంగ్రెసువాదులు ప్రదేశ్ కాంగ్రెసు పనితీరు విధానంపైనా, ప్రభుత్వ యంత్రాంగంపైనా కేంద్ర హోంమంత్రికి మెమోరాండాలు సమర్పించినట్లు తెలుస్తున్నది

కాంగ్రెసువాదులేగాక యితర రాజకీయపక్షాల ప్రతినిధులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, సాంఘిక సేవకులు, లాయర్లు, మరికొందరు, సాంస్కృతిక, సాహిత్య సంస్థల ప్రతినిధులుకూడ శ్రీ పంత్ ఇంటర్వ్యూ లిచ్చారు-

హయిదరాబాదు ఆదిమజాతి సంఘం

హయిదరాబాదు ఆదిమజాతి సేవక సంఘ ప్రతినిధులు శ్రీ హెచ్, సి. హెచ్, ఎం. పి. నాయకత్వంలో శ్రీ పంత్‌ను కలిసి మాజీ దేశస్థజాతిని నిమ్నజాతుల జాబితాలో చేర్చాలని, నాలుగు రీ కాయకష్ట నిబంధనలు లేకుండా కొండజాతి ప్రాంతాలలో ఎక్కువ కమ్యూనిటీ ప్రాజక్టుల్ని ఏర్పాటు చేయాలని కోరారు కొండజాతి సంక్షేమకార్యకలాపాల్ని అనధికార సంస్థకు అప్పజెప్పాలన్నారు. ఈ సంవత్సరం కొండజాతి, మాజీ దేశస్థుల సంక్షేమానికి కేంద్రప్రభుత్వం ఇరవై లక్ష రూపాయల్ని కేటాయిస్తుందని కేంద్ర హోంమంత్రి వారికి చెప్పారట. ఈ సందర్భంలో అక్కడనున్న ముఖ్యమంత్రి ప్రతినిధివర్గ సూచనకు ఆమోదము తెలిపి ఈ విషయంలో కేంద్రప్రభుత్వాన్ని కదలిస్తానన్నారు.

ఐ. ఎన్. టి. యు. సి.

శ్రీ టి. అయ్యా నాయకత్వములో ఐ. ఎన్ టి యు. సి. హయిదరాబాదు శాఖ ప్రతినిధివర్గం శ్రీ పంత్‌ను కలిసి రాష్ట్రంలోని కార్మిక పరిస్థితి, స్థానిక తర్కిశేషలలోని పరిస్థితిని వివరిస్తూ ఒక మెమోరాండం సమర్పించారు. ముఖ్యమంత్రి, వాణిజ్య పరిశ్రమల మంత్రికూడ పాల్గొన్నారు.

ఇతర ప్రతినిధి వర్గాలు

హరిజన నాయకుడు శ్రీ శ్యాంసుందర్ పి లక్ష్మయ్య, భాగం వీరాస్వామి మున్నగు నలుగురు ఎంఎల్‌ఏలతో సహా శ్రీ పంత్‌ను కలసి హరిజనుల సమస్యలపై ఒక మెమోరాండం సమర్పించారు. త్వరలో హరిజన నాయకుల అఖిల భారత సమావేశాన్ని జరిపి హరిజనుల పునరుద్ధరణకు దారితీసేటట్లు వడ్డీ జరల్ ఎన్నికలలో పోటీచేసేటట్లు మార్గాలను అన్వేషించాలని కోరారు.

జాతీయ కిసాన్ కాంగ్రెసు విధాన కార్యదర్శి శ్రీ జి నర్సింగరావు శ్రీ పంత్‌ను కలసి కిసాన్ కాంగ్రెసును ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితిని వివరిస్తూ ఒక మెమోరాండం సమర్పించారు.

ఇరకూబుయల్-ఉల్-ఉలేమా, మునసబ్‌దార్ల సంఘం, అఖిల భారత మతసంస్థ, బార్ కౌన్సిల్, సనాతన ధర్మసభ ప్రతినిధులుకూడ శ్రీపంత్‌ను కలసి వారి వారి సమస్యలపై మెమోరాండాలు సమర్పించారు.

రాష్ట్రపతి నిలయం సందర్శన

శ్రీ పంత్ కాసేపు నేటి ఉదయం బొలారంవెళ్ళి రాష్ట్రపతి నిలయాన్ని పరిశీలించారు.

రేపు కొనసాగుతున్న జాతీయ చాలా టరీ దళకేంద్రాన్ని సందర్శించడంతో నగరంలో హోంమంత్రి మూడు రోజుల తీరికలేని కార్యక్రమం ముగుస్తుంది. రేపు ప్రత్యేక విమానంలో ఆయన ఢిల్లీకి బయలుదేరి వెళ్ళిపోతారు.

శాంతియుత పద్ధతుల లోనే గోవా విముక్తి

ప్రధానినెహ్రూ పునరుద్ఘాటన

షిల్లాంగ్, ఆగస్టు 28

ప్రధానినెహ్రూ నేటి మధ్యాహ్నం యిక్కడొక బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ గోవా సమస్య సైనిక దాడివలనగాక శాంతియుతపద్ధతుల ద్వారానే పరిష్కరించబడాలని పునరుద్ఘాటించారు.

షిల్లాంగ్ మునిసిపల్ బోర్డు, అఖిల అస్సాం కొండజాతివారి సంఘము ప్రధానికిసన్మానపత్రాలుసమర్పించినవి.

గోవాపై పోర్చుగీసు దుర్యవస్థ జరపడము తేలికేనని, అయితే సమస్యల్ని శాంతియుతంగా పరిష్కరించాలనే ఇండియా విధానంలో మార్పు రాకూడదని శ్రీ నెహ్రూ అన్నారు. భారత సత్యాగ్రహులపై పోర్చుగీసు పోలీసుల కాల్పుల అనంతరం ప్రజలలో తలెత్తిన తీవ్రోద్రిక్తత తనకు తెలుసునని, కాని ఆ భావావేశానికి లొంగిపోకూడదని ఆయనన్నారు

ఏ విదేశమూ చిరకాలం ఇండియా భూభాగంపై అధికారాన్ని చెలాయించలేదని ఆయన ప్రకటించారు.

అంతర్జాతీయ వ్యవహారాలలో శాంతి, సహకారాలు ఇండియా విధానం ఇండియా వీటిని విడనాడదు అటం, హైడ్రోజన్ బాంబులున్న జేబీ కాలంలో వెర్రిగాండ్లు, తెలివితక్కువవాండ్లు మాత్రమే యుద్ధాన్ని గురించి తలపోస్తారు

దేశాన్ని ఎదుర్కొంటున్న వివిధ సమస్యల్ని ప్రస్తావించి స్వాతంత్ర్యానంతరం ఇండియా అనుసరించిన ద్రవ్యం, ఆకలి, నిరుద్యోగులను దేశం నుండి పారద్రోలడమని శ్రీ నెహ్రూ అన్నారు. దేశంలోని 80 కోట్ల ప్రజలూ తమ ఆశయాలవైపు పురోగమిస్తున్నారు. స్వతంత్ర భారతావనిలో ప్రతి ఒక్కరూ అభివృద్ధిగాంచడానికి అవకాశాలుండాలి. అదొక సమష్టిగా పనిచేసే సోషలిస్టు వ్యవస్థ సమాజాన్ని కూడ నిర్మించాలి.

దేశం ఈ 8 సంవత్సరాలలో తగినంత అభివృద్ధిని సాధించిందని, దేశములో జీవనస్థాయిని పెంపొందించడానికి ప్రజలు యిప్పుడు పురోగమించాలని శ్రీ, నెహ్రూ అన్నారు.

[8వ కాలం తరువాయి]

హయిద్రాబాద్ మేయర్ శ్రీమహబూబ్ అహ్మద్‌ఖాన్ హిందీలోనూ, సికింద్రాబాద్ మేయర్ శ్రీ) రంగనాథం తెలుగులోనూ సన్మానపత్రాన్ని చదివారు. ఈ సన్మానపత్రంలో దేశానికి శ్రీ పంత్ చేసిన సేవకు జోహార్లు అర్పిస్తూ (ప్రధాని నెహ్రూ) పట్ల కృతజ్ఞతగా ఉంటూ ఆయన చేసే కృషి ప్రశంసించబడింది. మేయర్లుగాక అనేక సాంఘిక, సాంస్కృతిక సంస్థల తరఫున శ్రీ పంత్‌కు పూలమాలలు వేయబడినవి. సుమారు 5000 మంది ప్రజలు ఈ సన్మానసభకు హాజరైనారు

నూతన సోషలిస్టుపార్టి ఏర్పాటుకు నిర్ణయం

పి. ఎస్. పి. ని వీడడానికి దక్షిణదేశ సోషలిస్టు ప్రముఖుల నిశ్చయం

మద్రాసు, ఆగస్టు 28

నిన్న, నేడు యిక్కడ సమావేశమైన దక్షిణ భారత ప్రాంతీయ సోషలిస్టు మహాసభలో పార్టీని మదాసు, ఆంధ్ర, మైసూరు, హైదరాబాద్, తిరువాన్కూర్-కొచ్చిన్‌లకు చెందిన సుమారు 200 మంది ప్రముఖ ప్రజా సోషలిస్టు సభ్యులు ఒక్కుమ్మడిగా పి.ఎస్.పి ని విడచి నూతన సోషలిస్టు పార్టీని స్థాపించాలని ఏకగ్రీవంగా నిర్ణయించుకొన్నారు.

ఈ విషయమై చేయబడిన తీర్మానంలో దేశంలో సోషలిస్టు ఉద్యమ నిర్వహణకు ఒక అఖిల భారత సోషలిస్టు పార్టీని ఏర్పాటు చేయాలని తమ దక్షిణ అనంతరం నిర్ణయించినట్లు పేర్కొన్నది ఇది దక్షిణ ప్రాంతీయ పార్టీగా వ్యవహరిస్తుంది

శ్రీ పి.బి రాజు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. దక్షిణ దేశంలోని లోహియావర్గ సోషలిస్టుల హాజరైనారు.

సమావేశ కార్యక్రమం ప్రారంభించేముందు సభ్యులు గోవా విమోచనోద్యమంలో ప్రాణార్పించిన వీరులకు జోహార్లు అర్పిస్తూ రెండు నిమిషాలపాటు మౌనం వహించారు.

హైద్రాబాదు రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సరఫరా

1954-55 సంవత్సరపు నివేదిక

హయిద్రాబాద్, ఆగస్టు 28

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సరఫరాకై ప్రభుత్వం సాగిస్తున్న కృషి నిర్మాణంలో ఉన్న వివిధ జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు వగైరా వివరాలు ఈరోజున ఇవ్వబడుతున్నవి -

నిజాంసాగరులజలవిద్యుచ్ఛక్తిపథకం

మంజీరా నదిపై విద్యుచ్ఛక్తి అభివృద్ధిలో ప్రథమకక అయిన నిజాంసాగరు ప్రాజెక్టు చాలా వరకు పూర్తి అయినట్లే. 1955 జనవరి 27 వ తేదీన ఒక జనరేటర్ పూర్తిగా నిర్మింపబడింది. మిగిలిన రెండు జనరేటర్లు ఇంకా కొద్ది మాసాల్లోపూర్తి అవుతాయి. నిజాంసాగరువద్ద స్విచ్ యార్డు నిర్మాణం, ఎర్రగడ్డలో రిసీవింగ్ సబ్ స్టేషన్ పూర్తయినవి.

ఎర్రగడ్డ సబ్-స్టేషన్, హుసేన్ సాగర్ పవర్ హౌస్‌కు కలుపు 33 కి. వా. ట్రాన్స్ మిషన్ లైను నిర్మాణం పూర్తి కావస్తున్నది.

ఈ ప్రాజెక్టు నిర్మాణానికి మొత్తం రూ. 225 లక్షలు ఖర్చు కాగలవని అంచనా వేయబడింది. ఇంతవరకు మొత్తం రూ 119లక్షలు ఖర్చయినవి. ఈ స్టేషన్ పనిచేయ నారంభించినప్పుడు వేసవికాలంలోతప్ప మిగతా కాలాల్లో 8000 కి. వా. విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తుంది. సాలుకు సగటున 40 మిలియన్ యూనిట్లు విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తుంది.

తుంగభద్రా జలవిద్యుచ్ఛక్తి. తుంగభద్ర ఆనకట్ట స్టేషన్‌వద్ద ఒక్కొక్కటి 9000 కి. వా. శక్తిగల రెండు యూనిట్లను స్థాపించుటకు ఈ ప్రాజెక్టులో తలపెట్టబడింది దీని మొత్తం పథకముల ఖర్చు కు మూడు రూ. 416 33 లక్షల డబ్బు మంజూరయిన తరువాత యంత్రపరికరములు, ట్రాన్స్ మిషన్ లైనుల పేయబడినవి. వీటికి టెండర్లు కోరబడినవి. యంత్రములు, ట్రాన్స్ మిషన్ లైనుల స్థాపన కొరకు త్వరలోనే ఆర్డర్లు ఇవ్వబడుతాయి. సివిల్ పనులు చురుకుగా కొనసాగుతున్నవి

గ్రామీణప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సరఫరా పథకం. రాష్ట్రంలో ప్రస్తుతం 17 పట్టణాలకు గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయుటకు ప్రభుత్వం పూనుకొన్నది. ఇందుకొరకు రూ. 47 లక్షలు డబ్బు కేటాయించబడింది మరి.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద ఈ క్రింద పేర్కొనబడిన విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులను చేర్చుటకు సిఫారసుచేయబడింది.

1. నందికొండ జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు.
2. పూర్ణాజలవిద్యుచ్ఛక్తిప్రాజెక్టు.
3. చేవెళ్ళ జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు.
4. తుంగభద్ర జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు - రెండవ దశ -

జిల్లా విద్యుచ్ఛక్తి పథకములు: విద్యుచ్ఛక్తి శాఖ ఇంతవరకు ఈక్రింది పట్టణములకు విద్యుద్దీపాలు వేసింది. 1 బోరంగాబాదు, 2 నిజామాబాదు, 3 రాయదూరు, 4 వరంగల్, 5. నాందేడు, 6 యాదగిరి, 7. సుల్తాన్, 8. నారాయణపేట, 9 యెల్లందు, 10 ఖమ్మంమెట్టు.

ఈ పట్టణాలలో కొన్ని చోట్ల యీ శాఖ కు సొంతంగా జనరేటింగు స్టేషనులు ఉన్నవి మిగిలిన చోట్లల్లో విద్యుచ్ఛక్తి చాలవరకు స్థానిక కొలనులోనుంచి, లేక మిల్లుల నుంచి సరఫరా చేయబడుతున్నది.

కొన్ని జనరేటింగ్ స్టేషన్లలో యంత్రములు చాలా పాతవిపోయినందువల్ల వాణిజ్యపరమైన లాభాన్ని తెలకొల్పుటకు ప్రభుత్వం రూ. 29 లక్షలకు మంజూరు చేసింది. బోరంగాబాదు, రాయదూరు, నిజామాబాదు, యాదగిరి, నారాయణపేటలలో క్రొత్త యంత్రములను ఏర్పాటు చేయుటకు పనులు ప్రారంభమైనవి.

ప్రస్తుతం విశాఖపట్టణాన్ని రూ. 1,90,000 ఖర్చుతో విద్యుచ్ఛక్తి సరఫరా చేయుటకు ఒక పథకం మంజూరు చేసింది. ముఖ్య పంపిణీ లైనులు విద్యుదుత్పాదక యంత్రము మున్నగునవి నెలకొల్పబడినవి ఇప్పుడు ఈపట్టణానికి విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడుతున్నది.

గుల్బర్గా విద్యుచ్ఛక్తి యంత్రపుశక్తి నగరానికి సరిపోవునంతగా లేనందువల్ల రూ 11,60,000 ల ఖర్చుతో అక్కడ పూర్తిపైజు పవర్ స్టేషనును నెలకొల్పుటకు ఒకపథకం మంజూరైంది. ఈ పథకంలో 3 300 కి.వా. సెట్టులను స్థాపించుటకు తలపెట్టబడింది. ఈ సంవత్సరంలో రెండు సెట్టులు ఏర్పాటు చేయబడినవి. మూడవసెట్టు త్వరలోనే రాగలదని ఆశింపబడుతున్నది.

ఎ.సి.సి. రక్తదానోద్యమాన్ని ప్రారంభిస్తూ శ్రీమతి లీలా మూల్గోంకర్ ప్రసంగిస్తున్నారు

రక్తదానోద్యమం

అసోసియేటెడ్ సిమెంటు కంపెనీ వారిచే ప్రారంభోత్సవం

బొంబాయి, ఆగస్టు 28

'సిమెంటులో అరభాగంకన్నా కొద్దిగా ఎక్కువరక్తాన్ని ఎవరైనా దానం చేస్తే ఒకప్రాణి బ్రతుకుతుంది ప్రతి వ్యక్తినుండి ఈమాత్రం సహాయాన్నే మేము అభ్యర్థిస్తున్నాము" అని అసోసియేటెడ్ సిమెంటుకంపెనీవద్ద రక్తదానోద్యమానికి ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీమతి లీలా మూల్గోంకర్ విజ్ఞప్తి చేశారు.

శ్రీమతి మూల్గోంకర్ తన ప్రసంగములో ఇలా అన్నారు.

"సెమెంట్ జాబ్జి ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంకును మేము ఏర్పాటు చేయడము ఇదే ప్రథమం. ఈ ఆసుపత్రిలో చికిత్సపొందేవారు చాలా పేదవారు. అత్యవసరమయినప్పుడు వారికి రక్తాన్ని కనబరచలరు. నీరసంగా ఉన్న వారికి, పౌష్టికాహారంవలన బాధపడే వారికి, ప్రసూతి రోగులకు, సర్జికల్ రోగులకు యీ రక్తం వినియోగించబడుతుంది- ఇటువంటివారికి అవసరమయ్యే రక్తాన్నంతా కొనే డబ్బు మావద్ద లేదు. అందుకనే ఈబ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయబడింది."

అసోసియేటెడ్ సిమెంట్‌కంపెనీల మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్. దండేకర్ మాట్లాడుతూ బ్లడ్ బ్యాంక్ యితర బ్యాంకులవలె రక్తాన్ని తీసుకోవడం వరకేకాక మీరుడిపాజిట్ చేసిన రక్తాన్ని మించి తీసుకొన్నప్పుడికి అభ్యంతరము చెప్పబడదనీ, పైగా మీరుతీసుకొన్న దానికి వడ్డీకట్టనక్కరలేదు, తిరిగిఇవ్వనక్కరలేదు అని పేర్కొన్నారు.

1942 లో కలకత్తాయందు బ్లడ్ బ్యాంకును ప్రారంభించిన వారిలో శ్రీ దండేకర్ ఒకరు. అప్పటినుండి ఆయన రక్తదానం చేస్తూనే ఉన్నారు. రక్తదానంవలన ఇచ్చేవారికీ, స్వీకరించేవారికీ లాభముందని ఆయనఅన్నారు.

పిమ్మట 'బ్లడ్‌బ్యాంకు' డాక్యుమెంటరిచిత్రం ప్రదర్శింపబడింది. ఎ.సి.సి నుండి రక్తదానానికి శ్రీ దండేకర్ నాయకత్వం వహించారు. ఆ తర్వాత పబ్లిసిటీశాఖ అధికారి ఎం. హెచ్. ఇంజనీరు, కనిదర ఉద్యోగులు రక్తదానంచేశారు, ఇలాగే క్రతినస్థవారు రక్తదానానికి ముందంజ వేయాలని సెయింట్ జార్జి ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు ప్రతినిధులు ఆశించారు.

భారత దళిత సేవక సంఘం

హైద్రాబాద్‌లో శాఖ ఏర్పాటు

హయిద్రాబాద్, ఆగస్టు 27

హైద్రాబాద్ షెడ్యూల్డు కాస్టు ఫెడరేషన్ పూర్వ కార్యకర్తలు దాదాపు నూరుమంది చిక్కడపల్లిలో పి.ఎస్.రాజ్‌భోజ్ ఎం.పి. అధ్యక్షతన సమావేశమై భారతదళిత సేవక సంఘం హైద్రాబాద్ శాఖను విస్తరించుటకు ఏకగ్రీవంగా నిర్ణయించుకొన్నారు. ఇది షెడ్యూల్డుకులములు తెగలు మరియు ఇతర వెనుకబడిన తరగతులకు ప్రాతినిధ్యం వహించగలదు. స్థానిక శాఖ చైర్‌మెన్‌గా యాదగిరిరావుగారు ఎన్నికయినారు.

భారత దళిత సేవక సంఘ అధ్యక్షులు రాజ్‌భోజ్ నేడు హైద్రాబాదుకు వచ్చారు. హైద్రాబాద్‌లో విస్తరించిన క్రొత్త శాఖ రాష్ట్రపు వివిధ ప్రాంతాలలో అనుబంధ శాఖల ఏర్పరచబడగలదు. (ఎ-ఎన్-ఎస్-)

ద్వితీయ ప్రణాళికలో 700 కోట్ల ఆరోగ్య పథకాలు

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సూచనలు

న్యూఢిల్లీ, ఆగస్టు 28

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో 700 కోట్ల విలువగల ఆరోగ్య పథకాలను చేర్చవలసిందిగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్లానింగ్ కమీషన్‌కు సూచించింది. జాతీయాభివృద్ధి కార్యక్రమాల విజయానికి విద్య, పారిశ్రామికీకరణాలతో పాటు ఆరోగ్య ప్రాధాన్యంకూడా పేర్కొనబడింది.

కమ్యూనిటీ ప్రాంతాల్లో 150 కోట్ల ఖర్చుతో నీటి సప్లయికి, గొట్టపుబావులద్వారా 100 కోట్ల ఖర్చుతో పరిశుభ్రమైన నీటిసప్లయికి, 50కోట్లఖర్చుతో పట్టణాల నీటిసప్లయికి, జాతీయ నీటిసప్లయి కార్పొరేషన్ ఏర్పాటుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సూచించింది

రక్షణశాఖలో ఉద్యోగాలభర్తీ

హైద్రాబాద్, ఆగస్టు 28

1956 జూలై నెలలో ఆరంభమగు సివిల్ డిఫెన్స్ అకాడమీ కోర్సులో అభ్యర్థులను చేర్చుకొనుటకు, యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషన్ వారు 1956 జనవరిలో నౌకా, విమానదళాలకు పరీక్ష జరుపుతారు.

అర్హత ఫారములపై దరఖాస్తులను 1955 సెప్టెంబరు 24 వ తేదీలోగా న్యూఢిల్లీ, పోస్టుబాక్సు నెం. 186 ధోల్పూరు హౌస్‌లోని యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్‌కు పంపవలెను.

అభ్యర్థులు 1939 జనవరి 2వ తేదీకి పూర్వము, 1941 జూలై 1 వ తేదీకి తరువాతను పుట్టియుండకూడదు.' వారు సర్టిఫికేటుగల ఒక ఇండియన్ యూనివర్సిటీ, రాష్ట్ర విద్యాసంఘం, లేదా మెట్రిక్యులేషన్ పరీక్షగాని థ్రిడ్జిస్కూలు సర్టిఫికేటు పరీక్షగానీ ప్యాసుఅయి వుండవలెను.

చేనేతవస్త్రంపై రిబేటు

ఈ సంవత్సరం గూడా ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

హయిద్రాబాదు, ఆగస్టు 27

సహకారసంస్థలద్వారా నిర్మాణమయిన చేనేతవస్త్రముపై రూ పాయికి అణన్నర మినహాయింపును వర్తమాన ఆర్థిక సంవత్సరమున గూడా కొనసాగించుటకు రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయించినది.

అఖిల భారత చేనేతబోర్డును సెస్ ఫండ్‌నుండి రు. 10 లక్షలు ఇవ్వవలసినదిగా రాష్ట్రప్రభుత్వం కోరినది. ఈ బోర్డు తొలుత హయిద్రాబాద్ రాష్ట్రమునకైతే రు. 2 లక్షలు మంజూరుచేసి ఉండెడిది. ఈమొత్తము ఖర్చుఅగుటయే కాక రు. 1 న్నర లక్షను స్వయముగా హైద్రాబాద్ ప్రభుత్వం ఖర్చుపెట్టినది.

రాష్ట్ర కాటర్స్ అండ్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ శ్రీ బి. విద్యాసాగర్ చేరంపేట విమానాశ్రయంలో అఖిలభారత చేనేతబోర్డు అధ్యక్షులు కెప్టెన్ నంబన్సు నిన్న మధ్యాహ్నం కలిశారు. నంబన్సు చేరంపేట నెక్కుతూ ఇక్కడ కొద్దిసేపుఆగి ఉండిరి కొండాలక్ష్మణ గారు కెప్టెన్ నంబన్సుతో కలిశారు. (ఎ-ఎన్-ఎస్)

అగ్ని నిర్వాపక దళాల సేవ

సంక్షేమ కార్యక్రమాలలో ఒక భాగమని శ్రీ దాతార్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 27

భారతదేశములోని అగ్ని మాపక దళాలు చేస్తున్నకృషి సంక్షేమ కార్యక్రమాలలో ఒకభాగంగా పరిగణించాలని, ఆ దళాల జాతీయ సేవను ప్రధానంగా దృష్టిలో పెట్టుకోవాలని భారత ప్రభుత్వ దేశీయ వ్యవహారాల శాఖ ఉపమంత్రి శ్రీ బి- యన్- దాతార్ వివిధరాష్ట్రాల అగ్ని మాపక దళాధిపతుల సమావేశాన్ని న్యూఢిల్లీలో ప్రారంభిస్తూ పేర్కొన్నారు-

ఈ సమావేశం 4 రోజుల పాటు జరుగుతుంది- సుమారు 20 రాష్ట్రాలకు చెందిన 26మంది ప్రతినిధులు ఈ సమావేశానికి వచ్చారు. దేశీయవ్యవహారాల శాఖకు చెందిన సీనియర్ ఉద్యోగులు వివిధమంత్రిత్వ శాఖలకు చెందినఅగ్ని మాపక దళాధికారులుకూడ ఈ సమావేశములో పాల్గొంటున్నారు-

దేశములోని అగ్నిమాపక దళాల అభివృద్ధి, పరికరాల ప్రమాణీకరణ అగ్నిమాపక పరిశోధన కేంద్రం నిర్వహణ మొదలయిన విషయాలపై చర్చ సాగుతుంది-

రాష్ట్రప్రభుత్వాలచే ఋణ సేకరణ

రెండవసారి ఋణ పత్రాలు విడుదల

బొంబాయి, ఆగస్టు 28

ఆంధ్రతో సహ కొన్ని రాష్ట్రప్రభుత్వాలు ఇటీవల విడుదలచేసిన ఋణపత్రాలను కొనడానికి ప్రజలు ఎక్కువ ఆసక్తిని ప్రదర్శించినందున ఆంధ్ర, బొంబాయి, మధ్యప్రదేశ్, మైసూరు, సౌరాష్ట్ర ఉత్తరప్రదేశు పశ్చిమబెంగాలు రాష్ట్ర ప్రభుత్వాలు భారతప్రభుత్వం అనుమతితో రెండవసారి ఋణపత్రాలను జారీచేయడానికి నిర్ణయించాయని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా జారీచేసిన పత్రికాప్రకటనలో తెల్లడింపబడింది. ఈఋణపత్రాలను తీసుకోదలచినవారు తమ చందాలను చెన్నై లోనిగాని నగదు రూపంలోగాని 1955 ఆగస్టు 30 నుంచి 1955 సెప్టెంబరు వరకు ముంబాయి, బెంగుళూరు, కలకత్తా, ఢిల్లీలలోని రిజర్వు బ్యాంకుఆఫ్ ఇండియా కార్యాలయాలలోను, మైసూరు మినహాగా యితరరాష్ట్రాలలోని స్టేటు బ్యాంకులలోనుచెల్లించాలి- మైసూరు ప్రభుత్వం జారీచేసిన ఋణ పత్రాలు బ్యాంకుఆఫ్ మైసూరులోమాత్రమే అన్ని బ్రాంచీలలోను పొందవచ్చును.

బొంబాయిలో కుంభవృష్టి

బొంబాయి ఆగస్టు 27

బొంబాయిలో నేటి ఉదయం ఆరుగంటలపాటు పడిన అధిక వర్షాలకు నగరంలోని అనేక ప్రాంతాలు నీటమునిగి పోయినవి.

లోడ్లరవాణాకు ఆటంకం సంభవించినది. జూన్ 1 నుండి కోలబాలో 69 అంగుళాలు, సాంతాక్రజ్‌లో 71 అంగుళాల వర్షంపడింది. (యు-పి-ఐ)

ఇండియా నుండి కాబుల్‌కు ఆటగాండ్రజట్టు

కొత్తఢిల్లి, ఆగస్టు28

భారతదేశపు హాకీ ఫుట్‌బాల్ వాలీబాల్ జట్లు రైల్వే మంత్రి పార్లమెంటరీ వ్యవహారాల కార్యదర్శి మహమ్మద్ ఖాన్ నాయకత్వాన కాబుల్‌కు ప్రయాణమైనవి. ఆఫ్ఘాన్ రాజు పుట్టినరోజు జరిగే ఆటల పోటీల్లో ఈ టీములు పాల్గొనగలవు. [యు-పి-ఐ]

వి. కె. కృష్ణమీనన్

హయిద్రాబాద్, ఆగస్టు 27

ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల ప్రొఫెసర్ వి. కె. కృష్ణమీనన్ నిన్న మధ్యాహ్నం వివేకవర్ధని కళాశాలను దర్శించారు. వీరితెంటు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్. భగవంతంగారు ఉన్నారు. ఎస్. డి. సత్యాలేర్ కళాశాల ప్రిన్సిపాల్ మీనన్‌కు కళాశాల భవనాన్ని చూపించారు. (ఎ.ఎన్.ఎస్)

గోవాసమస్యపై నాటోరాజ్యాల జోక్యానికి అవకాశమేమీ లేదు

మద్రాసులో శ్రీ కృష్ణమీనన్ ఉద్ఘాటన: ప్రపంచశాంతికి 'పంచశీల' అనుసరణ మాత్రమే శరణ్యమని వివరణ

మద్రాస్, ఆగస్టు 28

గోవాసమస్య నాటోరాజ్యాల ఆధీనంక్రిందికి వచ్చేసమస్య కాదు కాబట్టి గోవా విషయంలో పోర్చుగల్‌కు నాటోరాజ్యాలు సహాయపడే అవకాశం ఉండదని భారత ప్రత్యేక రాయబారి శ్రీ వి.కె కృష్ణమీనన్ తెలిపారు.

గోవాసమస్యను ఐక్యరాజ్యసమితికి మాత్రం నివేదించవచ్చు నంటూ శ్రీ కృష్ణమీనన్ ఆ విషయంలో కూడా ఎంతవరకు సఫలత అనే సంగతి నాకు అనుమానంగానే ఉందని అన్నారు. అయితే ఇకమున్ముందు ప్రభుత్వం ఏమిచేయాలన్న విషయం నాకు తెలియదని ఆయన నన్నారు. గోవావంటి అంతర్జాతీయ పరిభావంకల సమస్యలలో అంతర్జాతీయ విధానాల ద్వారానే చాలా జాగ్రత్తగా ప్రవర్తించాల్సి ఉంటుందని కృష్ణమీనన్ తెలిపారు.

మద్రాసు శాసనసభ్యుల సమావేశములో మాట్లాడుతూ శ్రీ కృష్ణమీనన్ అంతర్జాతీయ పరిస్థితి కొంతకాలంపడుకున్నదని అభిప్రాయమిచ్చారు. జెనీవాలో జరిగిన రెండు సమావేశాలు ప్రపంచకూటములు ముఖ్యులు అభిప్రాయ భేదాలను సమన్వయపరచగలిగాయి. శిఖరాగ్ర చర్చలవలన శాంతి వాతావరణం బలపడిందని శ్రీ కృష్ణమీనన్ అన్నారు. ప్రపంచంలో తీవ్రస్థితిని తొలగించేందుకు ఇండియా సమర్థపాత్ర నిర్వహిస్తున్నదంటూ ఆయన ప్రపంచ ప్రజలీనాడు శాంతిని కోరుకున్నారు, ఇందుకనే ప్రపంచఅగ్రరాజ్యాలు తమ తీవ్ర దృష్టిని తగ్గించుకొని, ఆయుధాలు, సేనా నివహాల తగ్గింపు నకు ప్రయత్నిస్తున్నాయని పేర్కొన్నారు. కాని ఈ శాంతి శాశ్వతమని అనుకోరాదు. ఆయుధాల తగ్గింపువలన లాభంలేదు కాబట్టి కొత్త యుద్ధంచేయబోయిన అగ్రరాజ్యాలు బహిరంగంగా ప్రకటించాలి. ఆటం, హైడ్రోజన్ బాంబులను సముద్రంలో కలిపితే లాభంలేదు నీళ్ళు, వాతావరణం విషమయమౌతాయి. కాగా వాటినిశాంతి యుత కార్యాలకు వినియోగించాలి అని కృష్ణమీనన్ అన్నారు.

ప్రపంచరాజ్యాల ఐక్య అభిప్రాయ భేదాలున్నా 'పంచశీల' సిద్ధాంతాన్ని అనుసరిస్తే ప్రపంచంలో శాశ్వత శాంతి సాధ్యపడుతుందని శ్రీ కృష్ణమీనన్ తెలిపారు. యు-పి-ఐ

ఆఖరి బ్రిటిష్ సైనికాధికారి రిటైర్మెంటు

సెప్టెంబర్ 15 వ తేదీన

కెంటుహోరు, ఆగస్టు 28

భారత సైనికశాఖలో పనిచేస్తున్న ఒకే ఒక బ్రిటిష్‌అధికారి చీఫ్ జనరల్ హెచ్. విలియమ్స్ అక్టోబరు 15 నుండి టైరెరపుశాఖకు రూఢిగా తెలుస్తున్నది. గత 3 సంవత్సరాలుగా ఆయన ఇంజనీర్ ఇన్-చీఫ్‌గా పనిచేస్తున్నారు. ఈయన స్థానే పశ్చిమ కమాండ్ చీఫ్ ఇంజనీర్ బ్రిగేడియర్ అనిరుద్ధ నియమింపబడగలరు

మేజర్ జనరల్ విలియమ్స్ రిటైర్మెంటు తర్వాత భారతసేనలో కొలదిమంది పెక్షిపియన్లుతప్ప బ్రిటిష్ అధికారులెవ్వరూ కాదన్నమాటే.

రాష్ట్రంలో ఆహార ప్రగతి

హైద్రాబాద్, ఆగస్టు 28

రాష్ట్రంలో 1953-54 లో 33 లక్షల ఎకరాల భూమిసాగుకు లేబడింది. 1950-51 లో 5 లక్షలటన్నుల అదనపు ధాన్యం పండించబడింది.

ప్రథమ పంచవర్ష ప్రణాళిక ఖర్చు 1954 యేడాది ఆఖరుకు 45-58 కోట్లుగా అంచనా వేయబడింది. ఆర్థిక స్థితిగతులు సమీక్షించగా 14-61 కోట్లు లోటు ఏర్పడింది.

ఈ సమాచారం రాష్ట్రప్రభుత్వ 1953 54 అడ్మినిస్ట్రేటివ్ నివేదికలో తెలపబడింది-

లారీ సత్యాగ్రహం వల్ల ఇబ్బందిపడిన కేంద్రమంత్రి

కలకత్తా, ఆగస్టు 28

సౌరాష్ట్ర స్టేట్ ప్రాంతంలో ట్రాఫిక్ నంతకూ ఆపివేసిన లారీ సత్యాగ్రహంవలన కేంద్ర పునరావాసశాఖా మంత్రి కె.టి.భోన్‌స్లేకూడా ఇబ్బందిపడవలసి వచ్చింది.

పశ్చిమబెంగాల్ రాష్ట్రపు ప్రత్యేక పునరావాస శాఖా మంత్రి బిధాన్ చంద్రసేన్‌తో పాటు చుట్టుపక్కల గల శరణార్థి శిబిరాలను పరిశీలించడానికి వెళ్ళుతున్న భోన్‌స్లే కారు లారీల సత్యాగ్రహంవలన నడుపవడానికి వీలులేక హౌరాస్టేషన్‌వద్ద ఆగిపోయింది. చివరకు భోన్‌స్లే కారునుండి బయటకువచ్చి అరమైలుదూరం ఎండలో నడిచి తేలేటాక్సీ దొరకపుచ్చుకొని శరణార్థి శిబిరాలకు వెళ్ళారు.

శ్రీ భోన్‌స్లే ఒకప్పుడు భారత సైనిక శాఖలో మేజర్ జనరల్‌గా పనిచేసివున్నారు. యు-పి-ఐ

గోవధ నిషేధం

అహ్మదాబాద్, ఆగస్టు 28

ధోల్కా మున్సిపల్ బోర్డు పూర్తి గోవధను నిషేధించింది.

గుజరాత్‌లో ఇలా గోవధను నిషేధించిన మున్సిపాలిటీ ఇది రెండవది.

గోవా ఉద్యమానికి ప్రపంచ యువజనుల శుభాకాంక్షలు

పోర్చుగీసు అమానుషాల ఖండన

బొంబాయి, ఆగస్టు 28

వార్సాలో జరుగుతున్న అయిదవ ప్రపంచ యువజనోత్సవానికి 112 దేశాలనుంది హాజరయిన 40 వేలమంది యువజనులనమావేశమై గోవాసత్యాగ్రహ సమరం విజయం పొందాలని గోవా పీపుల్స్‌పార్టీ ద్వారా గోవన్‌లు, భారతీయులకు సందేశాలు అందజేశారు.

ఆసియా సమైక్యతకే భంగకరంగా నిలువగల కలోనియల్ పరిపాలనను రద్దుపరచడానికి గోవన్‌ల స్వాతంత్ర్య ఉద్యమాన్ని ప్రపంచయువజనోత్సవం బలపరిచింది.

ఆగస్టు 15 న జరిగిన సత్యాగ్రహంలో పోర్చుగీసు కాల్పులకు తీవ్రంగా నిరసిస్తూ మృతవీరులకు జోహార్లర్పించబడినాయి. గోవా సమరాన్ని బలపరచ వలసిందిగా ప్రపంచ యువజనులంతా అభ్యర్థించబడినారు.

ప్యారిస్‌లో నివసిస్తున్న గోవన్ శ్రీ ఆర్. రే ఈసమస్యను పరిచయం చేశారు. గోవాఉద్యమాన్ని బలపరుస్తూ వార్సా సమావేశానికి హాజరైన ఇండో, పోర్చుగీస్ యువజనులు ఒక సంయుక్త ప్రకటన కావించారు.

గోవధ నిషేధం

అహ్మదాబాద్, ఆగస్టు 28

ధోల్కా మున్సిపల్ బోర్డు పూర్తి గోవధను నిషేధించింది.

గుజరాత్‌లో ఇలా గోవధను నిషేధించిన మున్సిపాలిటీ ఇది రెండవది.

పోర్చుందరులో రహస్యాయుధ కర్మాగారం

పోలీసులచే యజమాని అరెస్టు

రాజకోట, ఆగస్టు 28

పోర్చుందరులో రహస్యాయుధ కర్మాగారం ఒకటి పోలీసుల పర్యవేక్షణలో బయటపడింది.

ఒక ఆయుధాల దుకాణపు యజమాని దొంగల ముఠాలకు ఆయుధాలు సప్లయి చేస్తున్నాడన్న అనుమానంమీద పోలీసులు ఆతనిదుకాణం మీద దాడిచేసి సోదాజరిపారు. ఈ సోదాలో వారు ఆ దుకాణానికి అనుబంధించిన ఒక రహస్యాయుధ కర్మాగారాన్ని కనుగొన్నారు ఆయుధాలు, మందుగుండు సామగ్రి దొరికాయి. యజమాని అరెస్టు చేయబడ్డాడు.

సంఖ్యకాదు; ఆత్మవిశ్వాసం, దీక్ష కావాలి

గోవా సత్యాగ్రహం ఆపబడరాదని శ్రీ అప్పాసాహెబ్ పట్వర్ధన్ అభిప్రాయం

సావంత్‌వాడి, ఆగస్టు 28

గోవా విముక్తికి మూక ఉద్యమ సత్యాగ్రహం పనికిరాదని ప్రఖ్యాత గాంధేయవాది శ్రీ అప్పాసాహెబ్ పట్వర్ధన్ అన్నారు. సత్యాగ్రహుల సంఖ్యాబలంకన్న సత్యాగ్రహాల్లోని ఆత్మబలిదానం, దీక్షా పటిమ ప్రధానమైనవని ఆయన పేర్కొన్నారు.

శ్రీ పట్వర్ధన్ విశేషఖర్చులతో మాట్లాడుతూ గోవాలో సత్యాగ్రహం చేయడానికి వేలాదిమంది బయలుదేరేనంకి పోర్చుగీసువారికి ముఖాలు తెల్లబోయి ఏమిచేయాలో తోచక కాల్పులు జరిపారంటూ సత్యాగ్రహంమీద పూర్తి విశ్వాసంఉన్న దీక్షాపరులు కొందరు మాత్రమే ఎన్నుకోబడి సత్యాగ్రహం నెలకొలపాలనీ, సత్యాగ్రహోద్యమం ఏమాత్రం మధ్యలోఆగరాదనీ అభిప్రాయం వెల్లడించారు. [యు-పి-ఐ]

సెంట్రల్ ట్రాన్స్ ఇన్‌స్టిట్యూట్

(పల్లేపల్లి) విద్యార్థుల యూనియన్ అధ్యక్షుడుగా ఎం-శ-హుస్సేన్, ఉపాధ్యక్షుడుగా సర్దార్ దివాన్‌సింగ్, కార్యదర్శిగా మహమ్మద్ అబ్దుల్‌బారీ, సహాయ కార్యదర్శిగా బ్రిజ్ కిశోర్, కోశాధికారిగా సయ్యద్ హమీద్ హుస్సేన్, కెప్టెన్‌గా మహ్మద్ అబ్దుల్ జబ్బార్, లైబ్రేరియన్‌గా మురళీధర ప్రసాద్‌లు ఎన్నికయ్యారు.

ఆంధ్రసారస్వత పరిషత్తు

ప్రవేశ, విశారద ఫలితాలు

హయిద్రాబాద్, ఆగస్టు 23

ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యాన జూలై 2, 3, 4, 5, తేదీల్లో జరిగిన ప్రవేశ, విశారద పరీక్షల ఫలితాలు యీదిగువన ఇస్తున్నాం:

ఈమారు ప్రాథమిక, మాధ్యమిక, ప్రవేశపరీక్షలు డిసెంబర్ నెలలో జరుగుతాయి. తేదీలు తర్వాత ప్రకటింపబడును. దరఖాస్తులు సెప్టెంబర్ 1 నుండి అక్టోబర్ 15వరకు అంగీకరింపబడగలవు.

ప్రవేశ పరీక్ష

ప్రథమలో ప్రథమ కొలుగు గోపాలకృష్ణమూర్తులు (నం 14) హయిద్రాబాదు. ద్వితీయ - దొడ్డా నత్యనారాయణ (నం 71) వైరా. తృతీయ వైకుంఠ రామారావు (నం 61) వైరా.

ప్రథమతరగతి. 14 42 43 45 47 56 60 61 71 80 81 85 83 95 96 160 92 202 22 47 301 04 09 26 32 34 36 38 51 54 55 57 66 71 72 73 81 90 91 405.

ద్వితీయతరగతి 3 6 10 25 35 36 52 62 83 86 87 89 91 93 96 107 12 15 19 31 33 46 54 63 81 84 86 89 90 91 94 97 99 209 12 24 29 44 45 46 83 83 86 87 88 302 07 08 11 15 30 33 35 37 39 42 47 50 56 67 77 80 83 84 89 89 93 94 97 98 99 400 01 06.

తృతీయతరగతి 4 12 13 21 37 38 48 65 66 67 68 70 74 104 08 09 10 16 21 23 26 28 41 42 43 44 45 48 50 58 87 96 98 210 14 20 21 23 32 43 75 89 98 30 14 18 28 41 44 59 68 69 82 86 92 96 403 07 ... ...

సప్లిమెంటరీ గణితం. 1 మాత్రమే.

విశారద పూర్వభాగం

ప్రథమతరగతిలో ఎవరూ నెగ్గలేదు.

ద్వితీయతరగతి 10 17 28 105 22 36 44 64 75.

తృతీయతరగతి 3 23 35 44 48 69 83 89 101 02 03 19 35 40 42 49 50 55 56 57 59 61 63 65 68 69 70 74.

మొదటి గ్రూపులో నెగ్గినవారు:

1 4 8 13 18 22 24 26 29 30 33 34 36 39 40 41 42 43 45 46 47 49 51 54 55 56 58 62 66 67 71 74 78 85 86 88 90 98 99 111 12 24 25 31 38 39 45 47 48 51 54 66 71 73 76.

రెండో గ్రూపులో నెగ్గినవారు:

8 9 14 18 41 45 43 47 49 50 51 52 54 55 56 57 60 61 64 72 73 75 76 78 97 98 100 03 04 09 10 23 52 58 67 71.

మూడవ గ్రూపులో నెగ్గినవారు:

1 5 12 22 34 59 79 90 124 38 45 76.

విశారద. ఉత్తరభాగం

ప్రథమలో ప్రథమ నమ్మడపు రాజకృష్ణారాయణం(నం 16) నిధానాపురం ప్రథమ తరగతి: 16 మాత్రమే.

ద్వితీయ తరగతి: 13 14 15 21.

తృతీయ తరగతి

6 7 8 10 11 20 23 24 27 28 30 33 34 36 40 41 48 51.

మొదటిగ్రూపు 13 25 31 38 43.

రెండవ గ్రూపు. 4 9 12 18 19 22 25 39 43 44

మూడవ గ్రూపు 1 2 3 22 29 31 32 35 37 38 43 47 52.

నాల్గవ గ్రూపు 2 3 18 22 31 32 35 38 47 52.

అక్టోబర్‌లో క్రొత్త పార్టీ నిర్మాణం

యు.పి. పి.ఎస్.పి. నాయకుని వివరణ

మద్రాసు, ఆగస్టు 28

డా॥ రామమనోహర లోహియా నాయకత్వాన ఒక క్రొత్తపక్షం అక్టోబర్ మొదటివారంలో అఖిల భారత స్థాయిని జరిగే మహాసభలో రూపొందగలదనిఉత్తరప్రదేశ్ పి

9వ తేదీన ఘనవైద్యనిరాక!

కవిరాజ్ పండిత్ దుర్గాదత్తశర్మ ప్రఖ్యాత వైద్యవారసుడుగా ప్రపంచ ప్రఖ్యాత "నవరత్నకల్ప" కనిపెట్టిన వారు హైదరాబాదు వచ్చుచున్నారు.

విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, సికింద్రాబాద్, కొత్తగూడెం, మైసూరు, కోయంబుత్తూరు, మధుర, తిరుచునాపల్లి, తంజావూరు-కాలికట్, ఎర్నాకులం, త్రివేండ్రం, నాగర్‌కోయిల్, తిరునల్వేలి, కొట్టాయమ్‌లకుండి వచ్చుచున్నారు.

హైదరాబాదులో
ప్రతినెల 29 వ తేదీన
తాజ్‌మహల్ హోటల్.
కింగ్‌కోఠీరోడ్, ఫోన్ 6591.
ఉ॥ 7-30 నుండి 12-30 వరకు
సా॥ 4-0 నుండి 7-30 వరకు వారిని కలుసుకొని సలహాపొందుడు. కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణముచేయుదురు.

"నవరత్నకల్ప" వాడండి.

రవలు, రత్నములు, ముత్యము పగడము పచ్చ, గోమేధికము, నీలము, నీలమణి, వగైరా తొమ్మిది విలువగల రాళ్ళు కలసినది.

దీర్ఘవ్యాధులు నిర్మూలమగును.-
గుండెజబ్బు. హిస్టీరియా.
నరములలో మెదడు, ఉబ్బసము
పటుత్వము. అతిమూత్రవ్యాధి,
మతిమరపు, నెత్తురుగెడిపోవుట.
అజీర్ణవ్యాధి.

ఈ మందును ఉపయోగింతుండి.
సుస్థిర ఆరోగ్యమును పొందుటకు ఇది ఒకటే మందు.

అన్ని క్యాంపుల అడ్రసులకు, మరియు వివరములకు వ్రాయండి

Nava ratna kalpa-pharmacy
Jullundur City (India)
క్యాప్సు - నవరత్న.

వాణిజ్యవ్యాపారములు

గుబ్బా బుచ్చయ్య గారి
వెంకటేశం కమీషన్ ఏజంటు
(కల్దారుకోట్లు)

హుజూర్‌నగర్ 27-8-1955

120 కేజీల వల్లా ఒక్కంటికి

పసుపు	170-0-0 220 0-0
పెసర్లు	29-0-0 32-0-0
కొర్రబియ్యం	35 8-0 41-8-0
నెంబర్లు	42-8 0 45-0-0
సాంబర్లు	50 0-0 54-0-0
నూకలు	28-0-0 31 8 0
గోట్టెబియ్యం	36-0-0 37-0-0
కందులు పెద్దవి	36 0 0 38 0 0
కందులు చిన్నవి	32-8-0 33-8-0
మినుములు	38 0-0 40-0-0
లంకలు	28-0-0 29-4 0
పెసలు	27-0-0 30-0 0
ఉలవలు	21-8-0 22-0-0
వెల్లం	28 0 0 32-0-0
వెల్లబెల్లములు	24-0-0 26 8 0
మిరపకాయలు	110-0 0 150-0-0
ఉల్లిగడ్డ కొత్తది	5-0-0 10-0 0
ఉల్లిగడ్డ పాతది	21-0-0 22 8 0
చింతపండు	28-0-0 33-0-0
జీలకర్రలు	28 8-0 33-0-0
తెల్లనువ్వులు	75-0-0 68-0-0
ఇలాతివలుకులు చిన్నవి	(నం.13) 39-0-0
బోధనకర్రలు	(నం॥ 1 కి) 80-0-0
పెద్దకందివప్పు	47 0 0 48-0-0
చిన్న కందివప్పు	44-0-0 46-0-0
శనగవప్పు	40-0-0 41-0-0
పెసరవప్పు	47-0 0
మినుపవప్పు	58-0-0 60-0-0
లంకపిండి	37-0 0
యిప్పచెలుకలు	40-0-0 40-8-0
16 కేజీల మణుము	
ధనియాలు	10-8-0 11-8-0
వోము	6-8-0 7-0-0
12 కేజీల మణుము	
అల్లం	5-0-0
యెల్లిగడ్డ	2-8-0 4 0 0
పల్కూరాకు	10-12-0
40 కేజీల మణుము	
పెయ్యి	100-0-0 115-0-0

ఈ ప్రకారము ఈ రోజు అయిన ధరలు వ్రాయించి ము.గిట్టినవరుకలు పంపవచ్చు తెప్పిస్తాము

శరణార్థుల పునరుద్ధరణ

ప్రభుత్వం సాగిస్తున్న కృషి

న్యూఢిల్లీ, ఆగస్టు 28

తూర్పు బెంగాలు నుండి వచ్చిన సుమారు 1200 శరణార్థుల కుటుంబాలకు 8 వేల ఎకరాలభూమి హైదరాబాదులో కేటాయించ బడిందనీ, ఒరిస్సారాష్ట్రములో మల్కాంగిరి కాలూకాలో 50 చదరపుమైళ్ళ భూమి మరికొంతమంది కౌండిశీలకులకు ఇదే విధంగా కేటాయించ బడగలదనీ, తెలుస్తున్నది.

తూర్పు బెంగాల్‌నుంచి వచ్చిన శరణార్థులకు భూవసతి ఏర్పాటు చేసే విషయమై పునరుద్ధరణకు త్రిత్వశాఖ వారు ప్లానింగ్ కమిషన్‌తో చర్చించారు. జాతీయ అభివృద్ధిమండలి సమావేశములో కూడా ఈవిషయం చర్చించబడింది. ఒరిస్సా, ఆంధ్ర, బొంబాయి రాజ్యాలు, మైసూరు, వింధ్యప్రదేశ్, రాజస్థాన్ మొదలయిన రాష్ట్రాలలో శరణార్థులకు భూములు కేటాయించే నిమిత్తం, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సీనియరు ఉద్యోగులతో కూడిన బృందం ఒకటి నియమించబడింది-

శరణార్థుల ఉద్యోగవ్యాపారాలు కల్పించే నిమిత్తం వారున్నవనించే ప్రాంతాలలో 28 పథకాలు ప్రారంభించాలని నిశ్చయించ బడింది. వీటికొరకు మొత్తం 33,400,400 రూపాయల ఖర్చవుతుంది. ఇందులో ప్రభుత్వం సుమారు 15,650, 000 రూపాయల ఖర్చును భరిస్తుంది- ఇతరగా శరణార్థులకు ఆర్థిక సహాయం చేసే నిమిత్తం సుమారు 65,300,000 రూపాయల ఖర్చుతో కూడిన 250 పథకాలు ఆమోదించబడ్డాయి- తూర్పు బెంగాలంలో గడచిన అర్థ సంవత్సరంలో పునరుద్ధరణ శాఖ నిర్వహించిన కార్యకలాపాలను గూర్చిన సమీక్షలో ఈ వివరాలు పొందుపరచ బడ్డాయి-

గోవావిముక్తి కమిటి సమావేశాలు

పూనా, ఆగస్టు 28

గోవా విముక్తి సత్యాగ్రహాన్ని నడుపుతున్న అఖిల గోవా విముక్తి కమిటీ రెండురోజుల సమావేశం నిన్న మధ్యాహ్నం ప్రారంభమైంది. మహారాష్ట్ర ప్రఖ్యాత కాంగ్రెసు నాయకుడు శ్రీ. ఎమ్. జధే ఈ సమావేశాలకు అధ్యక్షత వహిస్తున్నారు.

(యు. పి. ఐ)

లా కమిషన్

సెప్టెంబర్ 16, 17 తేదీల్లో
సమావేశం

కలకత్తా, ఆగస్టు 28

భారతప్రభుత్వము ఇటీవల నియమించిన లా కమిషన్ తొలి సమావేశం ఢిల్లీలో సెప్టెంబర్ 16, 17 తేదీల్లో జరుగగలదు-

ఈ సమావేశంలో కమిషన్ చేపట్టవలసిన పని అనుసరించవలసిన విధానాలు చర్చకువస్తాయి.

(యు-పి-ఐ)

వెండి బంగారు ధరలు

సమత్రాల రాఘవులుగారి
చంద్రయ్యగారి దుకాణం
సిద్ధంబరబజారు హైద.
టెలిఫోన్ నెం. 4890

హైదరాబాద్, ఆగస్టు 27

బంగారము- (మూస)	1తు॥	94-12-0
అశోక చీర		95-0 0
నవరత్న-		61-8-0
వెండి-	100 తు॥	164-0-0
చిల్లర	1 తు॥	1-10-6

'గోవా స్వాతంత్ర్య వీరులకు విజయం'

పలు గ్రామాల్లో సానుభూతి సభలు

ప్రజానీకంలో చైతన్యం, ఆశాభావం

(మా విలేఖరులనుండి)

హైదరాబాద్, ఆగస్టు 28

రాష్ట్రం నలుమూలలా గోవా సత్యాగ్రహోద్యమంపట్ల వెల్లడవుతున్న చైతన్యం అనుదినమూ మా విలేఖరులు అందజేస్తున్నారు. మాకు చేరుతున్న వార్తలను సంగ్రహంగా యీ దినపత్రిక పొందుపరుస్తున్నాం:

ఖమ్మంమెట్టు

గోవా అమరవీరుల పట్ల సంతాప సూచకంగా అన్ని రాజకీయ పక్షాల విజ్ఞప్తిమీద ఖమ్మం చరిత్రలో కనీవినీ ఎరుగని హర్తాళ్ 25వ తేదీన జరిగింది పట్టణం పూర్తిగా స్తంభించిపోయింది. సాలాజార్ ప్రభుత్వం అంతమొందాలనీ, గోవా విమోచనోద్యమానికి ప్రజలంతా సహాయపడాలనే నినాదాలతో జనహృదయాలు రగిలిపోయేలా అన్ని పక్షాల నాయకులతో పట్టణ వీధుల గుండా నడచింది.

గాంధీచౌకులో శ్రీగెల్లాకేశవరావు గారి అధ్యక్షతన బహిరంగసభజరిగింది. ఈసర్వపక్షసభ కన్వీనర్ శ్రీ హీరాలాల్ మోరియాగారు మాట్లాడుతూ, పూర్తిగా శాంతి అహింసలకు బద్ధులైన సత్యాగ్రహులను సాలాజార్ ప్రభుత్వం క్రూరంగా అమానుషంగా కాల్చి హింసించడాన్ని నిశితంగా విమర్శించారు. శ్రీ గెల్లా కేశవరావుగారు గోవాలో బుడకతీయల దమనకాండనీ తిరిగి తూర్పు విముక్తి ఉద్యమానికి అన్ని విధాల సహాయపడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జిల్లాకమ్యూనిస్టు నాయకులు శ్రీ యం రాంకిషన్‌రావు, శ్రీగిరిప్రసాద్ గారలు గోవా విషయంలో భారత ప్రభుత్వం సత్వరచర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.

శ్రీ కొమరగిరి నారాయణరావు, శ్రీరాంపాకకిషన్‌రావుగారలు మాట్లాడుతూ గోవా భారతదేశంలో నిన్నటి దేహమైన అంతర్భాగమనీ, తన దేశంలో ఒకభాగంమీద విదేశీ దురాక్రమణనీ స్వతంత్ర పురోగామి రాజ్యము సహించబడనీ అన్నారు

డాక్టరు శ్రీ ఉపేంద్రరావుగారు కూడా విదేశీదురాక్రమణనుండి గోవాను విముక్తంచేయటానికి బలిష్టమైన సత్వరచర్యలు తీసుకోవాలని కోరారు.

శ్రీయుతులు ఎస్. రామనాథం, కరారి అప్పారావు, కంచాల వెంకటకృష్ణయ్య, పింగిలి తిరుమలరావు, వల్లాకోటయ్య, బి సత్యనారాయణగారలు కూడా ఉపన్యసించారు.

సభాధ్యక్షులు శ్రీగెల్లా కేశవరావు గారు సంతాపతీర్మానాన్ని ప్రవేశపెట్టగా శ్రీ కుందిరంటి రామకిషన్‌రావు గారు బలపరిచారు. ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదింపబడింది. మృతవీరుల ఆత్మశాంతికై సభానందులందరు ప్రార్థించారు.

కొణిజర్ల

ఖమ్మంజిల్లా కొణిజర్ల పురములో గ్రామ కాంగ్రెసు ఆధ్వర్యాన 23 వ తేదీన గోవా సత్యాగ్రహోద్యమసానుభూతిగా ప్రచండమైన హర్తాళ్ చేసి, "పోర్చుగీసు బుడకతీయలు నశించాలి" అనునినాదాలతో ప్రజలు జోరీగింపు జరిపి, గ్రామకాంగ్రెసుకార్యదర్శి కనకిచర్ల సరువయ్యగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది ఈసభలో గోవా స్వాతంత్ర్యము కొరకు సత్యాగ్రహము చేయుచున్న భారతీయులకు విజయాన్నికోరుతూ, గ్రామప్రజలు గోవా నిధికి 50రూపాయలు విరాళము వసూలు చేశారు.

ఇల్లెందు

ఆగస్టు 20వతేదీన గోవాప్రజల నడుమ్మనిరట్ల సానుభూతిగా విద్యార్థియూనియన్ ఆధ్వర్యాన సంపూర్ణమైనహర్తాళ్ జరిగింది- విద్యార్థుల జోరీగింపుగా సాలాజార్ వ్యతిరేక నినాదాలతో సత్యాగ్రహ వీరులకు జోహార్లర్పిస్తూ పురవీధులలో తిరిగారు.

సాయంత్రం గాంధీ చౌకులో బహిరంగసభ జరిగినది- ఇందు విద్యార్థి యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీసి-వి-సుబ్బారావుగారు గోవాసత్యాగ్రహుల ఎడల సాలాజార్ ప్రభుత్వ దుర్చర్యలను గూర్చి మాట్లాడినారు-

సభాధ్యక్షులు శ్రీ వర్సా దుర్గాప్రసాదరావుగారు గోవా సత్యాగ్రహ ఉద్యమం జయపథంగా ముగియు నవే అశాభావాన్ని వెల్లడించినారు.

గార్ల లో

23వతేదీన గార్లబౌనుసమితీకార్యాలయములో శ్రీ టి బాలలక్ష్మయ్య గారి అధ్యక్షతన సమావేశము జరిగి గోవాలో పోర్చుగీసు ప్రభుత్వము చేయుచున్న నిరంకుశత్వము గురించి అత్యవసరచర్చ జరిగింది- గోవాలో నిరాయుధులైన సత్యాగ్రహులను అమానుషంగా పోర్చుగీసు, తెల్లపోలీసులు, తుపాకులతో డుం-డుం తుపాకి గుండ్లతో కాల్చి సత్యాగ్రహులను క్రూరంగా హింసించుచున్నందుకు ఈ కమిటీవారు నిరసన తెలుపుతూ తీర్మానించారు- గోవా మృతవీరులకు జోహార్లర్పించబడ్డాయి. భారత ప్రభుత్వం గోవావిముక్తికి తీవ్రచర్యలు తీసుకోవాలని అర్థించబడింది-

రామారెడ్డి

నిజామాబాదు జిల్లాకు సంబంధించిన రామారెడ్డి మాధ్యమిక పాఠశాల విద్యార్థులు 24వతేదీ ఉదయము గల్లు ఝుండా తీసికొని బ్రహ్మాండమయిన ఊరేగింపుతో గోవావిమోచనోద్యమమునకు చెందిన నినాదములతో వీధివీధి తిరిగిరి- గోవాసత్యాగ్రహుల వీరుల పట్ల విద్యార్థులు సంతాపసూచకసమావేశముజరిపి, పోర్చుగీసు హింసాకాండను నిరసించిరి- బలియయిన సత్యాగ్రహుల ఆత్మలకు శాంతికి రెండునిముషములు మౌనమవలంబించిరి- ప్రజల సంతాపసూచకముగా హర్తాళ్ జరిగెను

చిన్నమూరు

చిన్నమూరులోని వివిధ రాజకీయ పక్షాలు, విద్యార్థులు కలిసి గోవా విముక్తి నిధికి రు. 424 - 4 - 0 లు వసూలుచేశారు. ఈ ధనం హయిదరాబాద్ గోవా విముక్తి సంఘానికిపంపబడింది. సగం ధనం గోవా ఉద్యమంలో క్షతగాత్రులు, మృతులు అయిన వారి కుటుంబాలకు వినియోగించ వలసిందనీ విగిలినదానం ఉద్యమం కొనసాగించేందుకు వినియోగించవలసిందనీ కోరబడింది.

ఆదిలాబాద్

ఇస్లామియా హైస్కూలు ఆధ్వర్యాన అఖిలపక్ష గోవావిమోచనసహాయతా సమితి ఆదిలాబాద్‌లో ఏర్పడింది. ఇతర కార్యకర్తలు: డా॥ ఆర్. ఎ. బొల్లాన్వర్ (ఉపాధ్యక్షుడు), ఎం. ఆశన్న, బి.గంగారాం కార్యదర్శులు], భోజరెడ్డి వాఘపూర్ [కోశాధికారి]

24, 25 తేదీల్లో నగరంలో పెద్ద ఊరేగింపు జరపబడి గోవానిధికై రు. 303 వసూలు చేయబడ్డాయి ఈధనం హయిద్రాబాద్ సమితికి పంపబడింది.

నిజామాబాద్

నిజామాబాద్‌లోని వెనుకబడినజాతుల సంఘం ఆధ్వర్యాన 25 వ తేదీ రాత్రి జరిగిన సమావేశంలో అతిత్వరలో గోవా విముక్తిని ఆశిస్తూ గోవా మృతవీరులకు శ్రద్ధాంజలి సమర్పించబడింది. గోవాకు విరలదాన్ నాయక్ ఆధ్వర్యాన నిజామాబాద్‌నుండి బయలుదేరిన సత్యాగ్రహుల జట్టుకు కృతజ్ఞతలు అర్పించబడ్డాయి.

ఆసిఫాబాద్

అఖిలపక్ష గోవా విముక్తి సంఘాధ్వర్యాన 22 వ తేదీన ఉదయం విద్యార్థులు పెద్దయెత్తున పౌరులు జోరీగింపు జరిపారు. ఆసిఫాబాద్ అంతటా హర్తాళ్ జరిగింది.

సాయంత్రం జరిగిన బహిరంగసభలో గోవా సమరంలో ప్రాణాలర్పించిన వారికి, క్షతగాత్రులైనవారికి జోహార్లు సమర్పించబడ్డాయి. పోర్చుగీసు రాక్షస కృత్యాలను అరికట్టేందుకు గోవా విముక్తికి భారతప్రభుత్వం సత్వరచర్యలు తీసుకోవాలని కోరబడింది. శ్రీయుతులు రేవయ్య, బాపూరావు వకీలు, రాజారావు వకీలు, బాలకిషన్ రావు వకీలు, జి. విశ్వనాథం, రాజచంద్రరావు అన్నాజీగార్లు ప్రసంగించారు.

నిజాం కళాశాల ఇంగ్లీషు అసోసియేషన్ అధ్యక్షుడుగా నయ్యద్ బషీర్ ద్దీన్, ఉపాధ్యక్షతకు ఆగా జకీర్ ఖాన్, కార్యదర్శిగా మహ్మద్ ఉస్మాను ఎన్నికయ్యారు

గోలకొండ గ్రంథాలయం

హిరోషిమా -
రచన - రోజర్ కిమ్
అనువాదం కొడవటిగంటి కుటుంబరావు
ప్రచురణ - విశాలాంధ్ర ప్రచురణాలయం, బర్కింగ్‌హాంపేట్, విజయవాడ 2
వెల: 2- 4-0.

మానవ చరిత్రలో జరిగిన విధ్వంసక చర్యలలో 'హిరోషిమా'పై ఆటంబాంబుల ప్రయోగం అగ్రస్థానాన్ని వహిస్తుంది- ఆ విషాద సంఘటనను నూరించే యీ నవలను తెలుగు పాఠకులకోసం దిగువరిదితులైన శ్రీ కొడవటిగంటి కుటుంబరావుగారు అనువదించి ఈ నవలను చదివిన వారికి యుద్ధమంటే కుళ్ళింపు అసహ్యత కలుగక మానదు.

కొత్తపాళి -
రచన. తకీషిమా శివశంకరరావు.
ప్రచురణ విశాలాంధ్ర ప్రచురణాలయం.
విజయవాడ- 2.
వెల 1-4 0.

శ్రీ తాకీ శివశంకరరావు గారిపేరు విననివారు ఆంధ్రదేశములో చాలా తక్కువ. వారు తెల్లుగనీటిపూల ద్వారా అధికపరిచితులు. తెలుగు భాషపై వారు కొంతకాలం క్రితం వ్రాసిన కానడా, జనవాణి (వారపత్రిక) జనవాణి (దినపత్రిక) నుండి వారిలో ప్రచురితమైన వ్యాసాలు ఇందులో చేర్చబడినవి.

రచయితా శిల్పమూ -
రచన. ఇల్యా ఎహెన్‌బర్గ్.
అనువాదం తుమ్మల వెంకటరామయ్య
ప్రచురణ. విశాలాంధ్ర ప్రచురణాలయం
విజయవాడ 2.
వెల 0 12-0.

సోవియటు సాహిత్యంలో ప్రఖ్యాతిగాంచిన ఇల్యాఎహెన్‌బర్గు సోవియెటు సాహిత్యములోని కొన్నిలోపాలను ఇందులో చూపియున్నారు.

పులిపంటి బలము పొందుటకు
ఒకటే తావు
కల్‌దీప్ మెడికల్
హాల్
నాంపల్లిచమన్‌వద్ద ఉన్నది.
ఇది సయోధ్యకీయాంగా
ముందు ఉన్నది.
ఇచట నుండి వేలకొంది
మంది బహిష్పత నిరాశ
మానవులు క్రొత్త వయస్సు
క్రొత్త బలము నూతనముగా
పొందినారు మీరు ప్రతి
డాక్టరు చికిత్సచేసి నిరాశ
చెందినయెడల ఒకసారి తమ
బ్రతుకుదెరువు కొన చికిత్స
చేయించుడు. వీరితో కలిసి
సలహా పోందుటకు.
ఉదయం 8 ఘంటల నుండి 1
గం॥ వరకు. సా॥ 4 నుండి 9
గం॥ వరకు.
మేనేజర్.

తొలిరాత్రి
ఇది పిల్లలకు సాహిత్య అంధ్ర బృందమయోక్క కవితా సంకలనం వారి ప్రతిభను ప్రచురణ. వెల 1-0 0
చాలామంది యువ పరకయిలకు అవకాశం కల్పించబడింది.

గోలకొండ పత్రిక
చందా వివరములు
(ఆదివారపు సంచికతో సహా)

	రు. అ. పై
సంవత్సరచందా	... 25- 0-0
అర్ధసంవత్సర చందా	... 13- 0-0
మూడుమాసపు చందా	... 6-12-0

విడిప్రతి ఆదివారం 0-1-6
ఇతర దినములు 1 అణా.

ప్రకటన రేట్లు
కాజువల్ ప్రకటనలు
కాలం॥ అ సరంపగటికి ...రు. 4/-
కాంట్రాక్టు ప్రకటనలు
కాలం అంగీ రు. 3/-
101 అ॥ పైబడిన ... 2-0-0
కాంట్రాక్టు స్థలము ఒక సంవత్సరం లోగా వినియోగించుకొనవలెను.
కోర్టు లీగల్, న్యూసిసిల్, స్పెషల్ కేసులు మొదలైన ప్రకటనలకు కాలం అంగుళం ఒకటికి రు 6/- చొప్పున వార్జి చేయబడును. మొదటి పేజీ 25% అదనము రెండవ పేజీ కనీసం 2 అ॥ X 2 కాలములు.
ఇయర్ పేజెస్
(పైజా 2X2 అం)
ప్రకటన ఒకటికి
కాజువల్ ... రు. 8/-
కాంట్రాక్టు
నంబరు కనీసం 25 ప్రకటనలు రు 6/-
మేనేజర్,
గోలకొండ పత్రిక,
హైదరాబాద్-(దక్కన్.)

అపూర్వ అవకాశము — అపూర్వ అవకాశము
మీరు ఇంతకుముందు అవకాశమును పోగొట్టుకున్నప్పటికి చింతించవలసిన అవసరము లేదు.
అవకాశములు ఎప్పుడును వచ్చుచు నేయుండును.
దేశములో ఆర్థిక ప్రణాళికలు అమలుపరుచబడు సమయమున భవిష్యత్తుకు సదవకాశములుగలవు
అట్టి అవకాశములను పొందుటకు సరియైన మార్గదర్శకులు
బ్రోకర్స్ అండ్ కంపెనీ
స్టేట్ బ్యాంక్ ఎదుట, కాఫీహౌస్ పక్కన, హైదరాబాదు-(ద)
వ్యక్తి అభిరుచులకు అనుగుణమైన వేలాది ప్రణాళికలను చూపగలరు
AA

నేటిరాత్రి 4 వ సంయుక్త వారము నేటిరాత్రి
బిమల్‌రాయ్ సమర్పించు
'అమానత్'
తా; భారత్‌భూషణ్, చాంద్ ఉస్మాని, ప్రాణ్,
ఒకే పర్యాయము.
ప్యాలెస్ అజంతా
హయిద్రాబాదు సికింద్రాబాదు.
సినిబార్పొరేషన్ రిలీజ్.

6 వ సంయుక్త వారము
శారద ప్రొడక్షన్స్ వారి
"ఊంచీహవేలీ"
తా॥ నిరూపరాయ్, కరణ్‌దివాన్, లలితాపవార్,
రాయల్ కృష్ణా మనోహర్
హైద్రాబాదు. హైద్రాబాదు. సికింద్రాబాద్.
నేడు 2 ఆటలు:- 6-30, 9-30 గం॥
Screen గిరిష్ చిత్రా రిలీజ్.

5 వ మహత్తర వారము.
ఒక కుటుంబ స్త్రీకి ముఖవర్చస్సు ముఖ్యముగాదు. కాని ఆమె గుణము ముఖ్యము. దీనిని మీరు ఈ చిత్రమునుండి తెలుసుకొంటారు.
విఠల్ ప్రొడకన్స్ వారి 'కన్యాదానం'
చిత్ర సికింద్రాబాదు మార్కండేయ వరంగల్.
నేడు 3 ఆటలు 2-30, 6-0, 9-30 గం॥
అధిక ఆకర్షణ, చూడండి, వినండి.- క్రొత్త ఢిల్లీలో 15 వ ఆగస్టున ప్రధాన మంత్రి గోవాసమస్యపై చెప్పిన స్టేటుమెంటు దృశ్యము.
హన్స పిక్చర్స్ రిలీజ్.

ఇదివరలో వెయ్యవడిన పౌరాణిక చిత్రములలోకల్లా చాల గొప్పది
కలకత్తాలో 1 వ వారము 1,17000/-
2 వ వారము రు. 76,000/-

భాగ్యోదయ పిక్చర్స్ వారి
"సవ్రాత్రి"
తా॥ నిరుపరాయ్, నఫూర్, నిరంజన్‌శర్మ, రూపలక్ష్మి.
దర్శకత్వం రాయల్ బి. దేశాయ్.
సంగీతము: చిత్రగుప్త.
మీ అభిమాన థియేటర్లలో
త్వరలో విడుదల.
హేమలీలా పిక్చర్స్, 66/2 గాంధినగర్, బెంగుళూరు.
[Trpuix]

పట్టణములో చెప్పుకొనుచున్నారు.
'కన్యాశుల్కం' కథలోను చలనచిత్రములోను చాల గొప్పది
వినోదా వారి
'కన్యాశుల్కం'
(తెలుగు)
కా; సావిత్రి, యస్.టి.రామారావు, యస్.జానకి, సి.యస్.ఆర్, హేమలత,
కమల్ ప్యారడైజ్ రాజోవు మార్పు -
హయిద్రాబాదు. సికింద్రాబాదు. మార్కండేయ
[Cima.] చక్రియా రిలీజ్. వరంగల్.

5 వ మహత్తర వారము.
జంటనగరములలో ఎచ్చటనైనను మీరు వినునది.
ఫిలిమ్‌స్థాన్ వారి
"మునీంజి"

తా॥ నళినిజయవంత్, దేవానంద్, నిరుపరాయ్, ప్రాణ్.
సంగీతము యస్. డి బర్మన్.
దర్శకత్వం - సుబోధ్ ముఖర్జి.
అశోక్ పుత్లిబావులి, హైద్రాబాద్.
Trupix

శాస్త్రీయవిజ్ఞానం:-

ఆటంగడియారం

45 వేల ఏళ్ల నాటి జీవకోటి రహస్యాలు తెలిపే అద్భుత సాధనం

[పరమాణు యుగావతరణకారణంగా వాడకంలోనికివచ్చిన అద్భుతసాధనాలలో యాటంగడియారం ఒకటి అతిప్రాచీనకాలపు జీవకోటి అవశేషాలనుబట్టి అవి ఏకకాలంలో జీవించినవాటివో ఈ యాటంగడియారం సాయంతో నిర్ణయించవచ్చు. ఈసాధనం ఈ విధంగా ఎలా కాలనిర్ణయం చేయగలదో ఈవ్యాసంలో వివరించబడింది సం]

శాస్త్రజ్ఞాన పరిశోధనల కారణంగా తరచూ కొన్ని అసాధారణ వస్తువులు లో "ఆటంగడియారం" ఒకటి- దీనివల్ల కత 45 వేల సంవత్సరాలుగా భూమి యొక్క స్వభావస్వభావాలు ఎలా వున్నయో మనంకనిపెట్టవచ్చు

రేడియోకర్బనం ఈపరికరంలోఉపయోగించబడింది. నిజానికి 45, వేల ఏళ్ళనాటి మొక్కలమొక్క అవశేషాలను ఈరేడియో కర్బనసహాయంతో అమెరికా భూగర్భపరిశోధనశాఖవారు పరీక్షించారు ఇలాప క్షించినవాటి లో నార్తుహిమ్‌టన్ పశ్చిమాన (బహామా) తన్విశీయుడిన కొయ్యముగ ఒకటి, మాంట్రియల్‌కు (కెనడా) వందమైళ్ళ దూరాన దిగువను సెంట్‌లారెన్సనది ఒడ్డున భూమిలోతవ్వబడిఉన్నకొయ్యదుంగఒకటి వున్నాయి ఆటంగడియారాన్ని ఉపయోగించి చూడగా ఇంతకంటె ప్రాచీనమైన వస్తువులేవి కానరాలేదు

ఆటంగడియారాన్ని ఉపయోగించి కాల నిర్ణయంచేసే ఈకొత్తపద్ధతి పరమాణుశక్తియొక్క శాంతికాలపు ముఖ్యప్రయోజనాలలో ఒకటని అమెరికా జాతీయ భౌగోళికసంఘవారంటున్నారు. చనిపోయిన మొక్కలలో ఇంకా మిగిలివున్న ధాతువులో (జీవ్యా) రేడియోకర్బనం ఎంతవుందో లెక్కకట్టి దానినిబట్టి ఆ మొక్క ఎప్పుడు మరణించిందో అంచనా వేయవచ్చునని శాస్త్రజ్ఞులుకనిపెట్టారు. పరమాణు యుగావతరణతో శాస్త్రజ్ఞులు కనిపెట్టిన విషయమిది.

భూమిపైన అంతటా కాస్మిక్‌కిరణాలు అదేపనిగా ప్రసరిస్తూవుంటాయి. అయితే ఈకాస్మిక్ కిరణాలు ఎక్కడనుంచి వెలువడుతూ వుంటాయో, ఏమోశాస్త్రజ్ఞులకు ఇప్పటికీతెలియని నిగూఢరహస్యం. ఈకిరణాలు నత్రజని పరమాణువులకు (యాటమ్స్) తాకి, యువైనరేడియో ధార్మిక కర్బనపు పరమాణువులను కొత్తగా ఉత్పత్తిచేస్తున్నాయి. ఈరేడియో ధార్మికకర్బనం అనిపిలువబడుతున్న పదార్థం వెంటనే విఘటనంపొందటం [డిజింటెగ్రేషన్] ప్రారంభిస్తుంది. అయితే ఈగాలిలో రేడియో కర్బనద్వి ఆమ్లజనిదం కలయికకావడానికి కావలసినంత రేడియోకర్బనం ఆమ్లజనితో కలుస్తుంది. రేడియో కర్బనద్వి ఆమ్లజనిదం వాతావరణంలోని మిగతా కర్బన ద్విఆమ్లజనిదంతో మిళితంఅవుతుంది.

మొక్కలు కర్బనద్వి ఆమ్లజనిదాన్నుంచి ఆహారాన్ని సంపాదించుకుంటాయిగనుక, చివరకు అన్ని మొక్కలు రేడియో ధార్మికశక్తికలవి అవుతాయి. ఇతరులు ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాకాని మొక్కలపైన ఆధారపడి జీవిస్తుకుంటూవుంటాయి. అందువల్ల అవి కూడా రేడియోధార్మిక కర్బనాన్ని పుచ్చుకుంటాయి.

రేడియో ధార్మిక కర్బనపు అణువులు[మోలిక్యూల్స్] ఒకరకానికి చెందిన రేడియోప్రకారం విఘటనం పొందుతాయి. అయితే మామూలుకర్బనం, రేడియో ధార్మికకర్బనం ఒకేవిధమైన లక్షణాలుగలవి అయినందువల్ల జీవరాసులు ఆహారాన్ని తీసుకొనేటప్పుడు రెండూ ఒకే విధంగా ప్రవర్తిస్తాయి.

అడవిలోని ఒకవృక్షం నేల కూలుతుందనుకోండి ఆవృక్షం మరణించిన కారణంగా అది రేడియోకర్బనాన్ని లోనికి పీల్చుకొనడం ఆగిపోతుంది అయితే అప్పటికే ఆవృక్షంలోవున్న రేడియోధార్మిక కర్బనం మనంఊహించడానికి వీలుకానంతి నెమ్మదిగా, ఒకే తీరున క్రమక్రమంగా క్షీణదశనువిఘటనంపొందుతుంది 5,568 సంవత్సరాలయేసరికి మొక్కలోఉండే రేడియోధార్మిక కర్బనంలో సగంతరిగిపోతుంది మిగిలినదాంలో సగభాగం మరొక 5 568 సంవత్సరాలలో తరిగిపోతుంది. అలా మొక్కలోని రేడియోకర్బనం తాత్కాలికంగా తరిగిపోతుంది కొత్తగా కర్బనక్రియంగా తరిగిపోతుంది యాటంగడియారం ఈసమస్యలను క్రమంగా చూపుతుంది.

డా॥ విల్లార్డులిబ్బీ, ఆయనతోటి వారు షికాగో విశ్వకళాపీఠపు పరమాణు పరిశోధనాలయంలో పరిశోధనలుజరిపి ఒక కొత్త పద్ధతికనిపెట్టారు ఈపద్ధతి చాలా క్లిష్టమైనది కొంతి అంగార పదార్థాన్ని(ఆర్గాన్ మీటర్) బొగ్గుపులుసువాయువుగా మార్చి దాంలోని రేడియో ధార్మికతను గైగర్‌కౌంటర్ అనేసాధనంతో కొలుస్తారు.

కొద్దిసంవత్సరాలకుపూర్వం పరమశాస్త్రజ్ఞులు 2 000 సంవత్సరాలనాటి జీవరాసుల కాలనిర్ణయాన్ని మాత్రమే చేయగలుగుతూ వుండేవారు- ఆపరమాణు అమెరికాలోని కొన్నిపరిశోధనాలయాలవారు లిబ్బీకనిపెట్టిన పద్ధతిని సింటిల్లేషన్ కౌంటర్‌తోపాటు ఉపయోగించి మారు [ఈసింటిల్లేషన్ కౌంటర్ అనేది ఇంకాసూక్ష్మశక్తిమైనయంత్రపరికరం] అమెరికా భూగర్భపరిశోధనకళాశాలకు చెందిన డా॥ హాక్స్ న్యూస్ మరొకపద్ధతిని కనిపెట్టారు. ఈపద్ధతిప్రకారం రేడియోకర్బనం ఎనిమిటలీక్‌వాయువుగా మార్చబడుతుంది

45, వేల సంవత్సరాలనాటి జీవరాసుల అవశేషాల కాలనిర్ణయాన్ని చేయడానికికూడా ఇప్పుడువిలువుందని భూగర్భ పరిశోధకశాఖవారంటున్నారు- అయితే,32,000 సంవత్సరాలకు పైబడిన అవశేషాల కాలనిర్ణయంకచ్చితంగా చేయడంకష్టమని కూడా వారన్నారు

60, వేల సంవత్సరాలనాటి జీవరాసుల అవశేషాల కాలనిర్ణయం చేయడంకూడా చివరికి సాధ్యపడుతుందని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు అంటే, వారు పరీక్షించబోయేవస్తువులలోగాని, ఎముకలలోగాని, తదితర వస్తువులలోగాని ఆదిలోవున్న రేడియోకర్బనంలో ఇప్పుడు వున్నదానంతు కూడా వుండవన్నమాట- అయినప్పటికీదానినిబట్టి కాలనిర్ణయం చేయవచ్చునని వారుభావిస్తున్నారు-

రేడియోకర్బన కాలనిర్ణయంధానంవల్ల, ఇంతకుపూర్వం ఇతరపద్ధతులవల్ల చేయబడిన కాల నిర్ణయాలు సరిదిద్దబడుతున్నాయి. ఉదాహరణకు, అమెరికాలో హిరూషీమవకాల (గ్లేషియల్ పీరియడ్) 25 వేల సంవత్సరాలకుపూర్వము అంతమయిందని భావింపబడుతూవుండేది అయితే, 27 వేలసంవత్సరాలకుపూర్వం హిరూషీమదం పెద్దపెట్టున విరుచుకుపడడం ప్రారంభమయిందని, ఇదేక్రమంగా దక్షిణాన మధ్యప్రాంతానికేగి 18 వేల సంవత్సరాలకుపూర్వం విపరీతస్థాయి నందుకుందని ఇప్పుడు తెలియవచ్చింది. ఆ మంచుప్రవాహం తిరోగమించేసంధర్భంలో అమెరికాలోగ్రేట్‌లాక్స్ (సరస్సులు) ఏర్పడి 10 వేలసంవత్సరాలే అయింది .....

బాబరు చక్రవర్తినాటి ముగల్ నాణాలు

అహ్మదాబాద్, ఆగస్టు 27

మొగల్ రాజులకాలం నాటి పురాతన నాణాలు కొన్ని ఒక భవనం తవ్వకాలలో త్రవ్వుతుండగా బయటపడ్డాయి. పూర్ ప్రాంతంలో బయటపడ్డాయి.

మాలలు, మాదిగల మధ్య రాజీ

సాంఘిక సేవా శాఖ డిప్యూటీ మంత్రి కృషి

హైదరాబాద్, ఆగస్టు 28

ఖమ్మంలో మాలలు,మాదిగలమధ్య వివాదాలను తొలగించేనిమిత్తం సాంఘిక సేవాశాఖ మంత్రి, హైదరాబాద్‌రాష్ట్ర అణగదొక్కిన తరగతుల లీగ్ అధ్యక్షుడునగు శ్రీ శంకరదేవ్, శ్రీయుతులు అంకాదాస్ రావు [ఎం. ఎల్. ఏ], కల్యాణ్‌రావు, జగన్నాథం, జి. శాలకదాస్‌లతో కలిసి ఖమ్మం వెళ్ళివచ్చారు.

వారు మాలమాదిగలమధ్య కొట్లాటలు జరిగిన పలుపట్ల గ్రామాలకు వెళ్ళారు.

శ్రీశంకరదేవ్ అధ్యక్షతన సమావేశంలో ప్రసంగిస్తూ మాలలకు తమ అస్పృశ్యతాభావంగించుటకోసం సమైక్యతతో వ్యవహరించాలని కోరారు. 5 గురుమాలలు, 5 గురు మాదిగలు కలిసి సంతకాలుచేసిన ఒక రాజీపత్రం అమోదించబడింది. ఈ రాజీపత్రం జిల్లా కలెక్టరుకు అందజేయబడింది.

కొట్లాటల్లో గస్తుం కోర్టుల్లో విచారణలోనున్న హరిజనులకేసులను ఉపసంహరించుకోవడానికి యీసందర్భంలో జిల్లా లేక్టరును కోరారు.

(ఎ ఎన్-ఎన్)

"బల్లారి సాధిస్తాం"

మైసూరు ముఖ్యమంత్రికి ఆంధ్ర ఎం. ఎల్. ఏ. జవాబు

కర్నూల్, ఆగస్టు 28

ఇటీవల బళ్ళారి జిల్లా మధురిందిని మైసూరుముఖ్యమంత్రి తిరస్కరించిన ప్రకటనకు మాడ్లూరు నరసింహప్ప (ఎం ఎల్. ఏ) సమాధానమిస్తూ అసెంబ్లీ ప్రసంగాలతో బళ్ళారి ఆంధ్రులను బెదిరించవచ్చనుకోకండి, ఆంధ్రులు కృతనిశ్చయులు అడ్డుకున్నా వచ్చి ఎదురొక్కాని బళ్ళారి లేదా కర్నూలు వైపు వస్తాని అన్నారు.

ఆంధ్ర గవర్నర్ శ్రీ సి. ఎం త్రివేదీ మొన్న ఆంధ్ర సెక్రటేరియట్ అసోసియేషన్ సర్వీసు వారానికి ప్రారంభోత్సవం జరిపారు.

తిరుపతి యూనివర్సిటీ

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి చాన్సలర్‌గా ఆంధ్రహైకోర్టు ప్రధాన న్యాయమూర్తికిబదులు ఆంధ్ర గవర్నర్‌ను నియమించేందుకుగాను ఆంధ్రప్రభుత్వం ఒక సవరణబిల్లు తేగలదు ఈ తిరుపతి యూనివర్సిటీ అభివృద్ధి నిమిత్తం 5 సంవత్సరాలకోసం 38 లక్షలను ఆంధ్రప్రభుత్వం కేటాయించింది.

నీటి తీరువ

ప్రస్తుతం ఆంధ్రరాష్ట్రంలో ప్రభుత్వానికి సంబంధించిన ఇరిగేషన్ సౌకర్యాలను వినియోగించుకొనేవారు నీటి తీరువ కట్టడంలేదు. కాని ఇకపై స్వతంత్రాన్తరం నిర్మించబడిన ఇరిగేషన్ ప్రాజెక్టునుండి లాభం పొందుతున్నవారైనా నీటితీరువ కట్టడాన్ని నిర్బంధంచేస్తూ ఆంధ్రప్రభుత్వం ఒక బిల్లును తేలదు

మంజూరీలు

11 తాలూకా కేంద్రాల్లో వారికరోగ్యశాలను నిర్మాణంచేయడానికి రాష్ట్రప్రభుత్వం 50 వేల మంజూరుచేసింది. ఒక్కొక్కహాస్టలులో 40 మందివిద్యార్థులకు సౌకర్యముంటాయి.

శ్రీ కాకతీయంజిల్లాకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలనిమిత్తం 7 లక్షల రూపాయలుకూడా రాష్ట్రప్రభుత్వం మంజూరుచేసింది.

తుంగభద్ర కుడివకాలువకు 935 మైళ్ళలోతైన గండి పూడ్చబడింది. ఇటీవలి అధికవర్షాలవల్ల కాలువం గ్రామం నీళ్ళలో మునిగిపోయింది.

కేంద్రచట్టాల తర్జుమాలు

హిందీకాకుండగలిగిన భాషల్లో ఆంధ్ర రాష్ట్రంలోగల వ్యతికలుడు కేంద్ర చట్టాల తర్జుమాను రాష్ట్రప్రభుత్వం పంపగానే సరళమైనప్రకారం ప్రచురించేందుకు కేంద్రప్రభుత్వం అనుమతించడానికి రాష్ట్రప్రభుత్వానికి అధికారమిచ్చింది

[ఎ ఎన్. ఎస్]

సేషన్‌కోర్టు కాంగ్రెస్

కార్యవర్గం ఎన్నిక బరోడ, గాంధీభవన్‌లో ఆదివారం 11 గంటలకు జిల్లా అధ్యక్షుడు అధ్యక్షతన సమావేశమై సంస్థాగత విషయాలు చర్చిస్తారు

బలప్రయోగంతో గోవా సమస్య పరిష్కారంకాదు

గౌహతిలో నెహ్రూ ప్రసంగం

గౌహతి, ఆగస్టు 8

ఇక్కడ జర్జీ మైదానంలో ఒక ప్రజాసంఘమైన సభలోప్రసంగిస్తూ ప్రధాన మంత్రి నెహ్రూ) గోవాసమస్య బలప్రయోగంవల్ల పరిష్కారం కాదన్నారు గోవా విముక్తివీరులకు జోహార్లర్పిస్తూ అమరవీరులకు ప్రత్యేకంగా శ్రీయుతులు భక్తదాదాలు నైవేద్యాన్ని అర్పించారు

బలవంతపు యుగం పోయినందున పోర్చుగీసువారు గోవాను వదిలి పోవలసిందే అయినా బలప్రయోగం నల్లజాతి సామ్యవాదం కాదు కొనసాగు, కలకత్తాలో పోర్చుగీసు కన్సులేట్లపైదాడి జరిగింది ఇందుకు నేను చింతిస్తున్నాను. ఇటువంటి సంఘటనలవల్ల విదేశాల్లో మనగౌరవం భంగపడుతుంది అని నెహ్రూ) తెలిపారు.

ప్రపంచంలో వాతావరణం ప్రశాంతస్థితికి చేరుతున్నది. ఇరుగు పొరుగు దేశాలతో పరస్పరబద్ధత సైనికులైనప్పటికీ మనం ఎటువంటి సంఘటనకు ఒకేంబడకుండున్నాము. ఈ వాతావరణానికి ఇండోనేషియా నిర్వహించిన తాత్కాలిక గురు రమైనది. మహాత్ముని గాంధీ బోధనల నమునరించి శాంతిగా ఉన్నశక్తిస్థానం మారుతున్నదని నెహ్రూ) తమ ఉపన్యాసంలో తెలిపారు. పాట్నాలో ఇటీవల విద్యార్థుల జరిపిన అల్లర్లు దానిపై పోలీసు కాల్పులు మున్నగు అంశాలు నాయకులు ప్రస్తావించారు. పంచవర్ష ప్రణాళికా ప్రగతిని నెహ్రూ వివరించారు కూడా.

గౌహతి ప్రజలు నెహ్రూకు 11111 రూపాయల నిధి అందజేశారు. ఈ ధనం అస్సాం అభివృద్ధికి వినియోగింపబడగలదు.

(యు-పి-ఐ-)

గోవా సత్యాగ్రహులు జట్టుకు స్వాగతం

బొంగాయిగాంవ్, ఆగస్టు 27

గోవాకుపోయి శ్రీ పాండురంగ ఖులే నాయకత్వాన సత్యాగ్రహం చేసి వచ్చిన జట్టుకు ఇక్కడ ఘన స్వాగతం ఇవ్వబడింది.

అసాయంత్రం జరిగిన సభలో సత్యాగ్రహులపై పోర్చుగీస్ అత్యాచారాల భరిస్తూ తీర్మానం ఆమోదించబడింది.

గ్రామస్తుల శ్రమదానం

పర్భణి, ఆగస్టు 28

పూనా అనుగ్రామములో ప్రజలు కొందిన శ్రమదానం విలువకడితే దాదాపు 10 వేల రూపాయలు కాగలదని తెలుస్తున్నది. ఈ గ్రామస్థులు 165 రోజుల్లో 25 వేల అడుగుల పొడవు గంతోడ్డును నిర్మించారు

కాశ్మీర్ వర్కింగ్ జర్నలిస్టుల బిల్లు

శ్రీనగర్, ఆగస్టు 28

జమ్మూ కాశ్మీర్‌లోని వర్కింగ్ జర్నలిస్టులకు భారత దేశంలో వర్కింగ్ జర్నలిస్టులతో పాటు సౌకర్యాలు కల్పించేనిమిత్తం కాశ్మీర్ ప్రభుత్వం శాసనసభకు నివాదాన చట్టాన్ని వర్కింగ్ జర్నలిస్టులకు కూడా అనువర్తింపజేయాలని రాజ్యాంగ పరిషత్తులో బిల్లు ఎత్తివేయబడ్డది.

(యు-పి-ఐ)

మరొక మాజీసింగ్ దళపు దొంగతనం దొరికినవైనం

గ్వాలియర్, ఆగస్టు 23

మాజీసింగ్ దళానికి సంబంధించిన దమాన్ బాబూ అను గజదొంగతనం కూడా అనుచరుల్లో కనబడింది

ఇది సరిగా అర్థంచేసుకోడానికి వీలుకలేనంత చెడిపోయింది. ఆగస్టు 23 న్రాత్రి పోలీసులతో ఘర్షణలో ఇతనుకూడా దుంపోయాడు.

పసికందుహత్య

బీడ్, ఆగస్టు 27

బీడ్‌లో ఒక ముస్లిం కథవరాలు కాని కన్న ఒక శిశువును అప్పటికే గొడ్డలితో నరికిచంపేసి పోలీసుల వద్ద తన నేరాన్ని అంగీకరించింది ఆమె 302 సెక్షన్ క్రింద అరెస్టుచేయబడింది. (యు- పి- ఐ)



నవతీనగర్ పారిశ్రామిక కృషికి కాలనీ పారిశ్రామికం, ఈ కాలనీకి 27 వ తేదీన శంకుస్థాపన ప్రారంభోత్సవం జరిపారు.



పైగాలనీ పారిశ్రామికవాడ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్నదృశ్యం. చేతకమీద ఇరువురక్కలా ముఖ్యమంత్రి రామకృష్ణరావు గృహనిర్మాణ శాఖమంత్రి శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

ఫ్రాంకో- మొరాకన్ సంప్రదింపులు

వివిధ నాయకులకో- అధికారులతో ఫారే చర్చలు

ప్యారిస్, ఆగస్టు 23

ఫ్రాంకో- మొరాకన్ సంప్రదింపులో ఫ్రాన్సు ప్రధాని ఎడ్గార్ ఫారే న్ను విక్సలైజెస్సుంటి ప్యారిస్ చేశారు.

సంప్రదింపులు జరపడం కష్టమైందని ఆయన ప్రేక్షకులంటూ మొరాకోను ఉద్దేశించిన కంస్కరణల రాజదభాగాన్ని త్వరలో ప్రభుత్వానికి అందజేస్తానని ఫారే అన్నారు

ఈ సందర్భంగా ఫారే, ప్యారిస్‌లో ఉన్న మొరాకోలోని ఫ్రెంచివారి డెంట్ జనరల్ గిబ్సు గ్రాండ్వర్, ఫ్రెంచిఅన్నట్టూరు రాయబారి, ఇండో చైనాలోని ఫ్రెంచివారి ధి నాయకులు జనరల్ జాకెలిలతో సంప్రదిస్తానని తెలిపారు.

ట్యునీషియాలోని ఫ్రెంచి రెసిడెంటు జనరల్ జనరల్ పీ రేబాయర్ డిలాబోర్ కూడా సంప్రదింపులకై ప్యారిస్ రప్పించబడ్డారు.

(యు-పి-ఐ)

పి. ఎస్. పి. నుండి శ్రీ పి. వి జి. రాజు రాజీనామా

విజయవాడ, ఆగస్టు 27

ఆంధ్ర ప్రజా సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ పి వి రాజు పి ఎస్ పి కి రాజీనామా యిచ్చారు

పేదిక్కడ ప్రారంభమయిన లోపాయి వర్గ సోషలిస్టుల సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ రాజు కాంగ్రెసు జాతీయ కార్యవర్గానికి ఎట్టిరాజీనామా పంపి వచ్చి, ఈ సమావేశములో పాల్గొనడమే పి ఎస్ పి తో తెగతెంపులు చేసుకోవడానికి నిదర్శనమని అన్నారు

ఈ సమావేశానికి 130 మంది పాల్గొన్నారు. పి. నాయకులు శ్రీ సర్వేపల్లి సత్యనారాయణ ప్రారంభించారు-

1-9-55 తేది (గురువారం) విడుదల

వర్మా ఫిలిమ్స్ వారి లాడ్‌ల

తారలు శ్యామ, కరణదివాన్, ఆగా.

ప్రభాత్, హయిద్రాబాదు.

ప్యారమౌంటు, సికింద్రాబాదు

కపూర్‌చంద్ బ్రదర్సు, బెంగుళూరు రిలీజ్.

Edited, Printed and Published by N Narotham Reddy, M.A., at the Golconda Press for Golconda Publications Ltd Hyderabad

గోలకొండ

హైద్రాబాద్

411 0 మీటర్లు (730 కిలోసైకిళ్లు)

మంగళవారం, ఆగస్టు 30

ఉ॥ 6-50 సుప్రభాతం (రి) 7-55 కార్యక్రమ వివరణ 7-00 తెలుగు, 8 10 కథలు రాము 7-15 సుశీలా రాజాధ్యక్షతలో 8 10 అంతా, 8 15 హిందీ, 8 30 సుశీలా రాజాధ్యక్షతలో 9 00 *ప్రసార సమాప్తి

మ॥ 12-30* భక్తిగీతాలు (రి) 12-50 మధ్యాహ్న 1 00 దేశభక్తిగీతాలు (రి) 1 10 కృతిలోని జానపదగీతాలు (రి) 1 50 తెలుగు, 2-00 * ప్రసార సమాప్తి 3 45 వార్తలు 4 00 హిందీ. ఉర్దూ) 4-15 *ప్రసార సమాప్తి.

సా॥ 5 30* సుశీలా రాజాధ్యక్షతలో 6-00 తెలుగు. కార్యక్రమం 6-30 వరకు సంగీత (ఎ రి) 6-40 స్థానిక ప్రకటనలు 6 45 గ్రామసీమ జానపద గీతాలు సంధ్యం నరసయ్య 7 00 తెలుగు, 7 15 గ్రామసీమ 7 45 కథ, 8 00 ప్రస్తుత విశేషము సుమిత్ర తో ఎస్ సుబ్రహ్మణ్యం 8 15 శోభల భక్తిగీతాలు జానకి (రి) 8-40 గీతాలు సంధ్యం నరసయ్య 8-30 కథలు రాము వస్ 9 00 అంతా, 9-15 తెలుగు, 9-30 ఖుతిలో కృష్ణవేణి బృందం 10 00 పురాణి జాంబవతీ పురాణి +మర్ 10 ౦౮* ప్రసార సమాప్తి.

తక్కువ ఆదాయం గలవారికి గృహనిర్మాణం

హైదరాబాద్, ఆగస్టు 28

హైదరాబాదు సిటీ ఇంప్రూవ్‌మెంట్ బోర్డువారు, సికింద్రాబాదు టౌన్ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టువారు, తక్కువ ఆదాయం గలవారికి గృహనిర్మాణ పథకక్రింద ఇండ్లు కట్టుటకు పూనుకొన్నారు. 1956 మార్చి నెలాఖరువరకు ఈ ఇండ్ల నిర్మాణం పూర్తికాగలదని ఆశిస్తున్నారు.

"గృహముల నిర్మాణం పూర్తికాకున్నప్పటికీ, ఇండ్లకు కేటాయించే విషయంలో అనుసరించబడే పద్ధతి వాటికొరకు దరఖాస్తులు పెట్టుకొనే ప్రజలకు తెలియజేయబడుతుంది. కనుక అట్టి పథకాన్ని పెంపొందించుకు పూర్వం ఇండ్లకొరకు వచ్చే దరఖాస్తులు పరిశీలింపబడవు" అని ఒక ప్రభుత్వ పత్రికా ప్రకటన తెలియజేస్తున్నది

నీవు శ్రీ వైనను, పురుషుడవైనను, ఈ ఘనమైన చిత్రములో గల భావ ప్రేరితములు మిమ్ములను యుంచివేయును.

వేలాది ప్రజలను ఆకర్షించునటువంటి గొప్పకటు బచిత్రం

సాధనా వారి

'సంతానం'

(తెలుగు)

- తారలు -

సావిత్రి * నాగేశ్వరరావు * యస్. వి. రంగారావు * రేలంగి * శ్రీరంజని * చలం * రమణారెడ్డి * అమర్‌నాథ్.

దర్శకత్వం, సి. వి. రంగనాథ్‌దాస్ పర్యవేక్షణ - ప్రసాద్.

సంగీతము - సుశర్లదక్షిణామూర్తి నేపథ్యము - లతమంగేష్‌కర్ - జిక్కి - ఘంటసాల.

ఒకే పర్యాయము.

సాగర్ హైద్రాబాదు.

రాజేశ్వర్ సికింద్రాబాదు.

రాజరాజేశ్వరి వరంగల్.

ఆటలు సమయములు - 2-30, 6-0, 9-30 గం॥

[Cima] ఆలిండియా లిబర్టీ కార్పొరేషన్ రిలీజ్.